# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 25, ఫిబ్రవరి 2025 16 పేజీలు


## ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి



16లో.. కలెక్టర్ పమేలా సత్పతి

2 లో..



# కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదు

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించండి
- కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు
- బీజేపీ,బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటు ఎవరికి..?
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పట్టభద్రుల సంక్షేమం కోసం కృషి చేస్తా
- ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కి కంచుకోట అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా సోమవారం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజి గ్రౌండ్ లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సంకల్ప సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తో పాటు ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు,ముఖ్య నేతలు,ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి, పట్టభద్రులు, తదితరులు పాల్గొన్నారు. పట్టభద్రుల సంకల్ప సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో మాజీ మంత్రి కేటీఆర్ అసలు మనిషే కాదని విమర్శించారు. పది నెలల్లో మేము ఇన్ని పనులు చేస్తే కేటీఆర్, బండి సంజయ్ ఏం చేయలేదు అన్నారు.ఎన్నికల్లో పోటీలో బరిలో అభ్యర్థిని నిలపాని బిఆర్ యస్ పార్టీకి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు.మొదటిసారి అధికారం పాయే, రెండో సారి డిపాజిట్లు పాయే ఇప్పుడు అభ్యర్థి కరువాయే అని వ్యాఖ్యానించారు..



16లో..

## శివరాత్రి జాతర ఉత్సవాలు ప్రారంభం

- భక్తుల కోసం ప్రసాదాలు సిద్ధం
- దీపాల కాంతుల్లో వెలుగులీనుతున్న రాజన్న ఆలయం
- భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం

2 లో..



**వేములవాడ, ప్రభాతవార్త :** తెలంగాణలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి జాతరకు ముస్తాబయింది. రంగు రంగుల విద్యుత్ దీపాలతో దీపాల కాంతుల్లో రాజన్న ఆలయం వెలుగులీనుతుంది. ఈ నెల 24, 25, 26 తేదీల్లో మూడు రోజుల పాటు మహాశివరాత్రి జాతర మహోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. జాతర ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు దాదాపు 4లక్షలకు పైగా వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. శివరాత్రి జాతర ఉత్సవాలను రూ.1.75 కోట్లతో ఏర్పాట్లు దాదాపుగా పూర్తికావస్తున్నాయి. ఆలయ గుడి చెరువు ఖాళీ స్థలంలో శివార్చన, ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల విధులను నిర్వహించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** శాసనమండలి ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల పోలింగ్ జిల్లాలో పారదర్శకంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రిసైడిరగ్, సహాయ ప్రిసైడిరగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కల్పించారు.

# కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదు



**మొదటి పేజీ తరువాయి..**

అతి తక్కువ సమయంలో సమావేశం ఏర్పాటు చేసి,13,14 నెలలో మనం చేసిన పనులను కాంగ్రెస్ నాయకులు తెలియజేయాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు.కరీంనగర్ జిల్లాకు దేశంలోనే ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించింది పట్టభద్రులె అని అన్నారు. ఎన్నికల్లో ఎ రాజకీయ పార్టీ వారి అభ్యర్థిని వారు గెలిపించుకోవడం సహజం అని తెలిపారు. బిఆర్ యస్ అభ్యర్థిని ప్రకటించలేదు మరి మీ పార్టీ వాళ్లు ఎవరికి ఓటు వెయ్యాలని దిశ నిర్దేశం చేశారో తెలపాలని ప్రశ్నించారు.. అభ్యర్థి నిలబెట్టడానికే కాండిడేట్ దొరకలేదా లేక లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకొన్నారా అని ఆరోపించారు.. 8 పార్లమెంట్ స్థానాల్లోబిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు డిపాజిట్ దక్కలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల మద్దతుతో ప్రభుత్వం చేసిందన్నారు. 10 సంవత్సరాల లో డిఎస్సి పెట్టకుండా తాండలలో పాఠశాలను మూసివేసింది గత బిఆర్ యస్ ప్రభుత్వం కదా అని అడిగారు. తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల ఉద్యోగులు ఎప్పుడు జీతం పడుతాదో తెలియని పరిస్థితులు గతంలో ఉండేవన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి తారీకు జీతం పడితే కాంగ్రెస్ కు ఓటు వేయండి లేదంటే వేయకండి అన్నారు.. ఇయ్యాల మీ ఆత్మగౌరవం నిలబెట్టడానికి ప్రతి నెల ఒకటో తారీకున్న జీతం వేస్తున్నమని చెప్పారు.ఐటిఐ లను అప్గ్రేడ్ చేసి ఎటిసి లుగా మార్చినం అని అన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ని తెలంగాణ ప్రభుత్వం తీసుకవచ్చిందన్నారు. వచ్చే 2028 నాటికీ తెలంగాణ నుండి ఒలింపిక్ లో గోల్డ్ మెడల్ తీసుకు వస్తుందన్నారు. బిఆర్ ఎస్ చీకటి ఒప్పందంతో బీజేపీ కి సపోర్ట్ చేస్తుందన్నారు. 2014 లో రుణమాఫీ నేనే కడుత అన్నారు కానీ 25 లక్షల 50 వేల రైతు కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. మతం ముసుగులో ప్రజలను బిజెపి తప్పుద్రోవ పట్టిస్తుందన్నారు. మీ ఆకాంక్షలను మొదటి సంవత్సరం తీర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ అని వివరించారు. రేవంత్ రెడ్డి ని ఎదో రకంగా దుమ్మెత్తి పొయ్యాలని కంకణం కట్టుకొని ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. బిజెపి ఎంపి కిషన్ రెడ్డి ని అడుగుతున్న మెట్రో స్టేషన్ ను ఎందుకు అడ్డుకుంటున్నావు అని ప్రశ్నించారు.



గుజరాత్ లో సభర్మతి ఢిల్లీ యమునా నది, ఉత్తర ప్రదేశ్ లో గంగ నది అభివృద్ధి చేసుకోవచ్చు కాని హైదరాబాద్ లో మూసి నదిని ఎందుకు ప్రక్షలన చేయనివ్వడం లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్ ను అడ్డుకుంటున్నారు అని ఇతర పార్టీ నేతలను ఉద్దేశించి అన్నారు..కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు..ప్రజలందరికీ సంక్షేమం అందించడం కోసం ప్రభుత్వం పని చేస్తుందన్నారు..

పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతల పార్టీ అన్నారు.మాట ఇస్తే నిలబెట్టుకునే పార్టీ అని తెలిపారు..పట్టభద్రులను ఎన్నుకునే ఎన్నికలు చాలా కీలకమైనవన్నారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 మాసల్లోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు... రాహుల్ గాంధీ ఆశయం సాధనలో బిసి రిజర్వేషన్ చేస్తున్నామని ఆన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో బిసి, ఎస్సి,ఎస్టీ లు అందరు కలిసి నరేందర్ రెడ్డి ని గెలిపించాలన్నారు. ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదం తో మీ ముందుకి వచ్చాను అని అన్నారు. నా దేహంలో ప్రాణం ఉన్నంత వరకు పట్టభద్రుల సంక్షేమం కోసం కృషి చేస్తానని వెల్లడించారు.ప్రతి ఇంటా చూసిన ఒక అల్ఫోర్స్ విద్యార్థి ఉంటాడన్నారు. విద్యారంగ సమస్యలపై,నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనని గెలిపించాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు...

# శివరాత్రి జాతర ఉత్సవాలు ప్రారంభం





**మొదటి పేజీ తరువాయి..**

ఇప్పటికే ఆలయంలో జాతర ఏర్పాట్లు చకచక కొనసాగుతున్నాయి. వేములవాడకు చేరుకునే ఐదు ప్రధాన రహదారుల్లో భక్తులకు స్వాగతం పలికేందుకు భారీ స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు.

### స్థల పురాణం ఇది...

శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో లింగరూపుడై గర్భగుడిలో భక్తులకు దర్శనమిస్తారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన అనేక పురాతన గాథలు ఉన్నాయి. పూర్వం నారద మహా ముని భూలోకంలో సంచరిస్తూ బాధ పడుతున్న జనాన్ని చూసి వారికి విముక్తి కలిగించేందుకు పరమ శివుడిని వేడుకోగా, స్వామి కాశీలో శివుడు ఉద్భవించినట్లు చెబుతుంటారు. అక్కడ శివుడు సంతృప్తి చెంది లేక వేములవాడ చేరుకున్నాడని శివుడి వెంట భాస్కరుడు వచ్చాడని ప్రతీతి. అందుకే ఈ క్షేత్రాన్ని భాస్కర క్షేత్రంగా, హరిహర క్షేత్రంగా పిలుస్తారు.

### ఆలయ చారిత్రక విశిష్టత...

వేములవాడను రాజధానిగా చేరుకొని క్రీస్తు శకం 750 నుంచి తమిళనాడు 973 వరకు చాళుక్య రాజులు పరిపాలన చేశారని, చారిత్రక ఆధారాలు ఉండగా, పూర్వ శాతవాహనులు పరిపాలించిన ఆధారాలు ఉన్నట్లు చెబుతుంటారు. అయితే శాతవాహుల కాలం నాటికే వేములవాడలో జైనులు, బౌద్ధులు ఆచార వ్యవహారాలు తెలిపే విగ్రహాలు అనేకం నేటికీ ఉన్నాయి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చెంతకు చేరుకోవడానికి హైదరాబాద్ నుంచి 160 కిలోమీటర్లు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రానికి 32 కిలోమీటర్లు రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుంచి ప్రతి గంటకు ఒక బస్సు, కరీంనగర్ నుంచి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు సౌకర్యం ఉంటుంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడలో ప్రత్యేక బస్టాండ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఏ రోడ్డు నుంచి వచ్చే వారికి ఆ రూట్‌లోనే బస్టాండ్ నిర్మాణాలు చేయనున్నారు. దాదాపు 600 బస్సులను ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంచుతున్నారు. టూరిజం ద్వారా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నారు.

### ఆలయంలో కోడే మొక్కుకు ప్రత్యేక విశిష్టత...

వేములవాడ రాజన్న ఆలయంలో కోడే మొక్కుకు ప్రత్యేక విశిష్టత ఉంది. సంతానం లేని దంపతులు ఈ ఆలయంలో పిల్లలు పుడితే కోడే మొక్కు చెల్లించుకుంటామని మొక్కుకుంటున్నారు. స్వామివారిని వేడుకున్న వారికి సంతానం కలిగినచో వేములవాడ చేరుకొని కోడె మొక్కులు చెల్లించుకుంటారు. పంటలు సమృద్ధిగా పండాలని మొక్కుకునే భక్తుల సంఖ్య అధికంగానే ఉంటుంది. దేశంలో ఎక్కడా లేని కోడే మొక్కు వేములవాడలో ఉండటం కోడే మొక్కు ప్రత్యేకత సంతరించుకుంటుంది.

### ధర్మగుండం ప్రత్యేకత...

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని ధర్మ గుండానికి ప్రత్యేకత ఉంది. నరేంద్ర మహారాజు కుష్టు వ్యాధితో బాధ పడుతుండగా, ఈ క్షేత్రాన్ని సందర్శించి ధర్మ గుండంలో స్నానమాచరించడంతో కుష్ట వ్యాధి నయం అయినట్లు స్థల పురాణం చెబుతోంది. దీర్ఘకాలిక చర్మ వ్యాధులతో బాధ పడే వారు ధర్మగుండంలో స్నానాలు చేస్తే వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

### అనుబంధ ఆలయాలు

శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి అనుబంధంగా పలు దేవాలయాలు ఉన్నాయి. శ్రీ బీమేశ్వర స్వామి, బద్ధి పోచమ్మ, నగరేశ్వర ఆలయం, కేదారేశ్వర, వేణుగోపాల స్వామి ఆలయం, నాంపల్లి లక్ష్మి నరసింహ స్వామి, ఆగ్రహారం, ఆంజనేయ స్వామి అనుబంధ దేవాలయాలు ఉన్నాయి.



రాజన్నను దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాల్లో పూజలు చేస్తారు.

### 500లకు పైగా అద్దె గదులు...

రాజన్న ఆలయానికి సంబంధించి దాదాపు 500కు పైగా అద్దె గదులు ఉన్నాయి. ఈ వసతి గదుల్లో జాతర ఏర్పాట్ల కోసం వచ్చిన అధికారులు సిబ్బందికి కేటాయిస్తారు. దీంతో భక్తులు ప్రైవేట్ లాడ్జీలను ఆశ్రయిస్తారు. ఇదే అదునుగా చేసుకొని ప్రైవేట్ లాడ్జీ నిర్వాహకులు ఒక్కో గదికి 500 నుంచి మొదలు కొని ఐదు వేల వరకు వసూలు చేస్తుంటారు. నిరుపేద భక్తులు ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చలువ బందులో కిందనే వంట వార్పు చేసుకొని మొక్కులు చెల్లించుకుంటారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ నెల 10 నుంచి ప్రారంభమైన జాతర ఉత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు భక్తులకు నిరంతర దర్శనాలను కల్పిస్తారు. ఈ జాతరలో ఉచిత, స్పెషల్ దర్శనాలు ఉంటాయి. జాతర సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### ఆలయంలో పూజా కార్యక్రమాల వివరాలు

25వ తేదీ మంగళవారం రోజున రాత్రి 9గంటలకు నిషి పూజ, తర్వాత భక్తులకు నిరంతర లఘు దర్శనం, కోడె మొక్కులు కొనసాగుతాయి. 26వ తేదీ బుధవారం మహాశివరాత్రి పర్వదినం రోజున ఉదయం 12గంటల నుంచి 3 గంటల వరకు పట్టణ ప్రజలకు సర్వదర్శనం కల్పిస్తారు. ఉదయం 3గంటల 30 నిమిషాల నుంచి 4గంటల వరకు ఆలయ శుద్ధి, మంగళవాయిద్యాలు, 4గంటల నుంచి 4:25 నిమిషాల వరకు సుప్రభాతం, 4.25 నిమిషాల నుంచి 6గంటల వరకు ప్రాతఃకాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనం, ఉదయం 7గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమరణ, ఉదయం 8గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు అందించే కార్యక్రమం, సాయంత్రం 4గంటలకు శివ దీక్ష స్వాములకు దర్శనం, సాయంత్రం 6గంటల 5 నిమిషాలకు స్వామివారి కల్యాణ మండపంలో వైభవంగా మహాలింగార్చన, రాత్రి 11:35నిమిషాలకు లింగోద్భవ కాలం నందు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం గావించబడును.

# న్యాయవాద సమస్యల పరిష్కారానికి మీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్య, న్యాయవాద సమస్యల పరిష్కారానికి మీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలిపించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సోమవారం ఎ. మ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కోర్టులో న్యాయవాదులను కలసి పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా నేను మీతో ఒక న్యాయవాదిగా మీ దగ్గరికి వచ్చాను 2019 ఎమ్మెల్సీ ఎన్నికలలో న్యాయ వాదులు అందరు మీ అభ్యర్థిగా భావించి నా గెలుపుకు తొడుపడ్డారు ఎమ్మెల్సీ గెలుపొందాక కోర్టు భవనంలో పలు మరమ్మతుల కొరకు మీ కోరికమేరకు నిధులు కేటాయించాను కోర్టు పై అంతస్తు నిర్మాణం నా బాధ్యత సీఎం గారి దృష్టికి తీసుకెళ్లి నూతన బడ్జెట్ లో నిధులు సమకుర్చేలా బాధ్యత తీసుకుంటానన్ను మీ అభ్యర్థిగా భావించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారో నాకు అవకాశం కల్పించినట్టు కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి విద్యవేత్త జు. నరేందర్ రెడ్డి గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు... భాగంగా జిల్లా కోర్టులో న్యాయవాదులను కలసి పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా నేను మీతో ఒక న్యాయవాదిగా మీ దగ్గరికి వచ్చాను2019 ఎమ్మెల్సీ ఎన్నికలలో న్యాయవాదులు అందరు మీ అభ్యర్థిగా భావించి నా గెలుపుకు తొడుపడ్డారు ఎమ్మెల్సీ గెలుపొందాక కోర్టు భవనంలో పలు మరమ్మతుల కొరకు మీ కోరికమేరకు నిధులు కేటాయించాను కోర్టు పై అంతస్తు నిర్మాణం నా బాధ్యత సీఎం దృష్టికి తీసుకెళ్లి నూతన బడ్జెట్ లో నిధులు సమకుర్చేలా బాధ్యత తీసుకుంటానన్ను మీ అభ్యర్థిగా భావించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారో నాకు అవకాశం కల్పించినట్టు కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి విద్యవేత్త వి నరేందర్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## వెంటపడి స్కూల్ విద్యార్థిని వేధించిన నిందితుడికి జైలు శిక్ష

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:

జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒడ్డేటి చంద్ర తేజ (30 ) ధర్మపురి కి చెందిన వ్యక్తి స్కూల్ విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా సైగలు చేస్తూ వెంటపడి వేధించిన కేసులో నిందితుడికి 20 రోజుల జైలు శిక్ష,26000/ రూపాయల జరిమానా విధించిన జడ్జి శ్రీమతి నీలిమ తీర్పునిచ్చారు

## గంజాయి అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం

గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష

ఒక్కఒక్కరికి 50 వేల జరిమానా జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

జిల్లాలో గంజాయి ఆక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గంజాయి అక్రమ రవాణా నిందితులకు జైలు శిక్షతోపాటు జరిమానా వేధించడం జరిగిందని అన్నారు. గంజాయి అక్రమ రవాణా కేసులో నిందుతులు వాడిచెర్ల జాన్ ప్రతాప్ రెడ్డి,గుమ్మడివెల్లి చంద్రశేఖర్ లకు 05 సంవత్సరాల జైలు శిక్ష ,ఒక్కొక్కరికి 50,000/ రూపాయల జరిమానా విధిస్తు సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని, శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పైకేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన పి పి వేముల లక్ష్మి ప్రసాద్, సీఐ వెంకటేష్, వీరప్రసాద్ లు సి ఎం ఎస్ రవీంద్రనాయుడు, కోర్టు కానిస్టేబుల్ మహేందర్, సిఎంఎస్ కానిస్టేబుల్ నవీన్ లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

## డా.ప్రసన్న హరికృష్ణ గారిని భారీ మెజారిటీతో గెలిపించండి

బి ఎస్ పి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్

వీర్నపల్లి ప్రభాత వార్త :

కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల స్థానానికి పోటీ చేస్తున్న యువ నాయకుడు విద్యావేత్త ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ కోరారు. తన యొక్క ఉజ్వల భవిష్యత్తును వదిలి, అత్యున్నత ఉద్యోగాన్ని వదిలి నిరుద్యోగ యువత కోసం వారి యొక్క భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేసే నాయకుడు మన ప్రసన్న హరికృష్ణ అని అన్నారు. ఏ రాజకీయ పార్టీ కూడా బీసీ అభ్యర్థిని బరిలోకి నిలుపకుండ బీసీలను చట్ట సభల్లోకి వెళ్లకుండా కుట్రపన్నుతున్నాయి అని దుయ్య బట్టారు. కానీ బహుజన సమాజ్ పార్టీ మాత్రమే బీసీలను గుర్తించి ఒక బీసీ బిడ్డకు అవకాశం ఇచ్చిందని తెలిపారు. ు. మండలంలోని విద్యావంతులైన పట్టభద్రులు మీ యొక్క అమూల్య మైన ఓటును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ప్రసన్న హరికృష్ణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నాయక్, గజ్జెల శ్రీనివాస్, జోగుల నరేష్,లంక శంకర్, గుమ్మడి గణేష్,గంగు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్ట్ అయిన రైతు రాజిరెడ్డి కుటుంబానికి రెడ్డి సంఘం అండగా ఉంటుంది

-జిల్లా రెడ్డి సంఘ అధ్యక్షులు కృష్ణారెడ్డి

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:



తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన సామాన్య రైతు అబ్బాడి రాజిరెడ్డి కుటుంబ సబ్యులను జిల్లా రెడ్డి సంఘము నాయకులు పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా రెడ్డి సంఘ అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు అయినా రాజిరెడ్డి కుటుంబానికి జిల్లా రెడ్డి సంఘము అండగా ఉంటుందని అన్నారు.సామాన్య రైతును అరెస్టు చేయడం సరైనది కాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారం కృష్ణారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి,గుండ్ల పెల్లి నరసింహారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు ఎడుమల భూపాల్ రెడ్డి, మండల రెడ్డి సంఘ అధ్యక్షులు ఎసి రెడ్డి రామిరెడ్డి, సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి,జిల్లా రెడ్డి సంఘ బాధ్యులు బిచ్చల రాజిరెడ్డి,కంది భాస్కర్ రెడ్డి,ప్రేమ్ సాగర్ రెడ్డి,అబ్బాటి తిరుపతిరెడ్డి,మాజీ సర్పంచ్ గణప శివజ్యోతి,తంగళ్ళపల్లి రెడ్డి సంఘం యూత్ అధ్యక్షులు అసాని శ్రీకాంత్ రెడ్డి,గణప మదన్ రెడ్డి,మిట్టపల్లి జవహర్ రెడ్డి, సింగిరెడ్డి ముత్యంరెడ్డి, నర్రా సతీష్ రెడ్డి,కడారి నవీన్ రెడ్డి,పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 24,ప్రభాత వార్త:



తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఆర్టీసీ బస్సు ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న జంగ నిశాంత్ (17) అనే యువకుడు తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన జంగా నిశాంత్ తన మిత్రుడు బన్నీ తో కలిసి పోతుగల్ గ్రామం నుండి బద్దెనపల్లి వైపు వెళ్తుండగా సారంపల్లి , సిరిసిల్ల ప్రధాన రహదారి దాటుతున్న క్రమంలో వేములవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో నిశాంత్ తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.మరొక వ్యక్తి బన్నీ కి తీవ్ర గాయాలయ్యాయి.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

# నేరాలు-దారుణాలు

## హత్య కేసులో నిందితుల అరెస్ట్ రిమాండ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడలో ఆస్తి తాగాదాల నేపథ్యంలో అన్న జంగిలి శ్రీనివాస్ ను ఈ నెల 23న కొట్టి చంపిన మృతుని చెల్లెండ్లు నిందితులు అయినా భారతపు వరలక్ష్మి, ఒడ్నాల శారద లను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు టౌన్ సిఐ వేణుగోపాల్ తెలిపారు

## విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన టీచర్‌పై పోక్సో చట్టం క్రింద కేసు నమోదు

చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు

ప్రబాత వార్త కోనరావుపేట:



విద్యార్థినిల పట్ల అసభ్య కరంగా ప్రవర్తించిన టీచర్ పై వోక్సో కేసు నమోదైనట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారుఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ కొనరావుపేట మండలం పల్లె నిజామాబాద్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల లో పోలీస్ అక్క కానిస్టేబుల్ మహిళ చట్టాలపై, షీ టీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా కొంత మంది విద్యార్థులు పోలీస్ అక్క వద్దకు వచ్చి కనపర్తి బ్రమ్మం అనే టీచర్ కొద్ది రోజులుగా క్లాస్ రూమ్ లో విద్యార్థునుల పట్ల బ్యాడ్ టచ్ చేస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నడాని ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి పోలీస్ అక్క పిర్యాదు మెరకు టీచర్ కనపర్తి బ్రమ్మం పై ఫోక్స చట్టం క్రింద కేసు నమోదు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం ఈ రోజు రిమండ్ కి తరలించడం జరిగిందని సి.ఐ తెలిపారు.

## మేజిక్ రాజాకు ఆత్మీయ సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



వరంగల్ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గోదావరిఖనికి చెందిన సీనియర్ మెజిషియన్ మేజిక్ రాజాను ఆత్మీయంగా సత్కరించారు. ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికులు పిసి సర్కార్ జయంతిని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపంలో వరంగల్ మెజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంద్రజాలికుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు దశాబ్దాలుగా ఇంద్రజాల రంగానికి విశిష్ట సేవలందిస్తున్న గోదావరిఖనికి చెందిన సీనియర్ మెజిషియన్ మేజిక్ రాజాను ఈ వేడుకలలో అతిథులు, సభ్యుల చేతుల మీదుగా పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఆత్మీయంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎ.దశరథం, జె.శ్రీనివాస్ రెడ్డి, మార్త రవి, కె.ఆనంద్, ఆర్.నారాయణ, అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాం కళ్యాణ్, పి.జయకర్, సభ్యులు జి.రాజశేఖర్, బి.వినయ్ లాజరస్, డి.బిక్షపతి తదితరులున్నారు.

## గంజాయితో పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదు

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:

గంజాయితో పట్టుబడిన వ్యక్తి కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పట్టణ సి ఐ కృష్ణ తెలిపారు ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ మాట్లాడుతూ నిందితుడు గుర్రం పవన్ మెకానిక్ పని చేస్తూ గంజాయి త్రాగుటకు అలవాటు పడి గతములో గంజాయి కేసులో పోలిస్ వారికి దొరికి జైలు కి కూడా పోయి వచ్చాడని తెలిపారు . గుర్రం పవన్ సిరిసిల్ల కు చెందిన మరొక వ్యక్తితో కలిసి పది రోజుల క్రితం మహారాష్ట్రకు వెళ్లి అక్కడ ఒక వ్యక్తికి 10,000/ రూపాయలు ఇచ్చి చెరో (200) గ్రాముల గంజాయిని కొనుక్కొని సిరిసిల్లకు వచ్చి అట్టి గంజాయిని సిరిసిల్ల లోని ఎల్లమ్మ సర్కిల్ దగ్గర గల ఎల్లమ్మ గుడి ముందు ఒక బండ కింద పెట్టుకొని కొంత త్రాగి మిగితాది అక్కడే దాచిపెట్టుకున్నాడు. ఎవరైనా గంజాయి త్రాగే వారికి అమ్మడానికి రాగ అతడిని పట్టుకొని అతడి వద్ద నుండి గంజాయిని స్వాదిన పరుచుకోని కేసు నమోదు చేసి రిమండ్ కి పంపనైనది.౧ ఎవరయినా గంజాయిని మరియు గంజాయితో తయారు చేసిన పదార్థములను తీసుకొన్న, రవాణా చేసిన, కొన్న, అమ్మిన వారిపై చట్ట రిత్య చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి డాక్టర్‌ను నియమించాలి

కోరుట్ల టౌన్, ప్రభాత వార్త:
కోరుట్ల నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యుడు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంత ప్రజలకు కంటి సమస్యలపై చికిత్స అందించే ప్రత్యేక వైద్యుడు లేకపోవడం వల్ల వారు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ అంశంపై యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్. మహమ్మద్ ముజాహిద్ స్పందిస్తూ, "కోరుట్ల ఒక ప్రధాన నియోజకవర్గంగా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యుడు అందుబాటులో లేకపోవడం దురదృష్టకరం. ఇది సాధారణ ప్రజానికానికి, ముఖ్యంగా పేద ప్రజలకు తీవ్రమైన సమస్యగా మారింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆసుపత్రిలో కంటి వైద్యుడిని నియమించాలి" అని అన్నారు. స్థానిక ప్రజలు కూడా దీనిపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, కంటి సంబంధిత చికిత్స కోసం నిజామాబాద్, జగిత్యాల. కరీంనగర్. వంటి పట్టణాలకు వెళ్లాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.




## మహాశివరాత్రి ఉత్సవ ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



భారతీయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న మహాశివరాత్రి ఉత్సవ కరపత్రిక ఆవిష్కరణ ఆలయ సంఘ ఆవరణలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించబడుతున్నాయని, ఏ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరపత్ర దాత విష్ణు ప్రియ హాస్పిటల్ అధినేత డాక్టర్ నరేష్ ఓడ్నాల, ఉపాధ్యక్షుడు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబేరి ఆనంద్, కోశాధికారి ఎక్కలదేవి గోపాల్, ఆలయ పూజారి శ్యామ్ సుందర్, ఏంబేరి అమర్నాథ్, సంకు మనోహర్, సిరిపురం ప్రదీప్, ఉశకోల హర్షవర్ధన్, ఏంబేరి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్**

మేడిపల్లి, ప్రభాతవార్త:



అందరికి అందుబాటులో వుండే విటుకూరి నరేందరరెడ్డి ని పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారీ మెజారిటీ తో గెలిపించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం లోపే నిరుద్యోగ కోసం అలోచించి జాబ్ క్యాలెండరు విడుదల చేసిందని అన్నారు. అలాగే అల్ఫోర్స్ విద్యా సంస్థలు నెలకొల్పి ఎందరో విద్యార్థుల ను ఉన్నత శిఖరాలకు చేర్చిన నరేందర్ రెడ్డికి విద్య నిరుద్యోగ సమస్యల్ని పరిష్కరించే సత్తా ఉందన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అయన కోరారు.

## వైభవంగా నగర సంకీర్తన

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న శివ స్వాములు ,పట్టణ ప్రజలు**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:
ప్రతి ఏటా మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని మండల అర్ధమండల దీక్షల స్వీకరించి ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో ఆ పరమశివుని పూజించే శివ స్వాములు ఈరోజు వేములవాడ పట్టణ పురవీధుల గుండా స్వామివారి విగ్రహాన్ని ఊరేగిస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు శివదీక్ష స్వీకరిస్తే వారికి ఎటువంటి కష్టమైనా నష్టమైన ఆ స్వామివారి దరి చేరకుండా చేయడం దీనికి నిదర్శనంగా భావిస్తూ వేములవాడ పట్టణంలోని శివదీక్షా సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రోజు స్థానిక భీమేశ్వరాలయం నుండి మొదలుకొని రాజన్న ఆలయ మెయిన్ రోడ్డు గుండా నగర్ మీదుగా తిరిగి నటరాజు స్వామి విగ్రహం వరకు ఏర్పాటు చేసిన నగర సంకీర్తన ఎంతో వైభవంగా కనుల పండుగ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న శివ స్వాములకు పట్టణ ప్రముఖులకు అలాగే భక్తులకు ఆ స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ట్రస్ట్ కమిటీ వారు ఆ స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు



## అభిషేకం అంటే ఆలోచన శుద్ధి

**శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ**

కోరుట్ల, ప్రభాతవార్త:



అభిషేకం అంటే మంత్రాలు చదువుతూ దేవుడిపై నీళ్లు పోసి నమస్కరించడం కాదని, మన మనసులో భావాలు, ఆలోచనలు శుద్ధి చేసుకోవడమే అభిషేకమని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో జరుగుతున్న శ్రీలింగ మహాపురాణ సప్తాహంలో భాగంగా సోమవారం 6వ రోజు ప్రవచనం కొనసాగింది. ఈ సందర్భంగా శర్మగారు మాట్లాడుతూ ప్రతిరోజు దేవుడికి అభిషేకం చేస్తున్నాను, అయినా ఫలితం కనిపించడం లేదనుకునేవారు ఈ విషయంగా ఆలోచించాలని, మనసులో ఉండే ఆలోచనలు శుద్ధి చేసుకోవడమే అభిషేకం యొక్క మూలతత్వమని పేర్కొన్నారు. లింగ రూపంలో అభిషేకం చేసేటప్పుడు ఏ ద్రవ్యంతో అభిషేకం చేసినా కిందికి జారిపోతుందని, ఈ తత్వం తెలుసుకొనే శివున్ని పూజించాలన్నారు. బ్రహ్మ, విష్ణు మొదలగు దేవతలు అందరూ ఆ శివుని పూజించి శక్తులు పొందిన వారేనని శ్రీలింగ మహాపురాణంలో పేర్కొన్నట్లు వివరించారు. లింగ రూపంలో ఉన్న శివుణ్ణి పూజిస్తే సమస్త దేవి, దేవతలందరినీ పూజించిన ఫలం కలుగుతుందని, అంతటి మహత్తు లింగరూపానికి ఉందని, ఎవరైతే లింగ రూపంలో ఉన్న శివున్ని అర్చన చేస్తారో వారికి సుఖ, సంతోషాలకు లోటు ఉండదన్ని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, మాదిగ సంఘ అధ్యక్షులు శనిగారపు రాజేశం, మహాదేవ స్వామి ఆలయ చైర్మన్ నరేష్, అర్చకులు భరద్వాజశర్మ, ముదిరాజు సంఘ అధ్యక్షులు పిట్టల లింగం, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు హరికృష్ణ, వినోద్, కోశాధికారి రాము, నిర్వాహకులు నీలి కాశీనాథ్, శక్కరి వెంకటేశ్వర్, పొద్దుటూరి జలంధర్, వనపర్తి చంద్రం, పల్లెర్ల మహేందర్, శ్రీనివాస్‌ఖితో పాటూ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై నాయకుల విస్తృత ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఊ ట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ హమీద్ ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి గ్రాడ్యుయేట్స్ లను ఓట్లు అభ్యర్థించారు. మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు. నిరుద్యోగులకు కల్పించిన ఉద్యోగ అవకాశాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అక్క పెల్లి బాలయ్య, జంగం రాజులు, సోషల్ మీడియా శనిగారపు శంకర్, దేశెట్టి రాజశేఖర్, చంద్రం యాదవ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా 271 మొదటి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని ఇస్తా బంకెట్ హాల్లో అసోసియేషన్ ఆఫ్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జిల్లా 271 మొదటి ప్రథమ వార్షికోత్సవ (సురేంద్ర రాజోత్సవం) వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ డైరెక్టర్ అలై బొజ్జ మధుసూదన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సంవత్సరం జిల్లా 271 ఆధ్వర్యంలో వివిధ క్లబ్బుల ద్వారా చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలను ఆయా క్లబ్బులు సంక్షిప్తంగా ప్రదర్శించారు. సమాజసేవ ప్రధానంగా కొనసాగుతున్న అలయన్స్ సేవా సంస్థ స్వదేశీ సేవ సంస్థ అయినందుకు ప్రతి భారతీయుడు కరుణించారన్నారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఆలై కటుకం సురేందర్, సతీమణి అలై కటుకం కళ్యాణి సభాదక్షత వహించారు. వివిధ వివిధ క్లబ్బులు చేసిన విశిష్ట సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహకంగా జిల్లా గవర్నర్ పలు అవార్డులను ప్రధానం చేశారు. లి ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సలహాదారు అలై కటుకం రాజేంద్రప్రసాద్ సంస్థ ప్రతినిధులు మంత్రి లింగమూర్తి రంగు ఆదినారాయణ మోర అంజయ్య వేణు కుమార్ నగిరి కృష్ణమూర్తి పుల్లూరు అశోక్ తదితరులు పాల్గొన్నారు జిల్లా కమిటీ ప్రతినిధులు కైలాస నాగేశ్వరరావు ఉప గవర్నర్ పాటిల్ ధరందీప్ బెల్లాల ఎల్లారెడ్డి కటుకం రాజశేఖర్ గోనే శ్రీహరి మల్లికార్జున్ క్యాతం ప్రసాద్ బండ్ల గజానంద్ కొక్కుల శంకర్ క్లబ్ల అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా ఎల్ఈడి బల్బుల అవగాహన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాల లో విజ్ఞాన శాస్త్ర ఇన్నోవేటర్ సెన్సర్ బి మల్లేశం ఆధ్వర్యంలో ఎల్ ఈ డి బల్బ్ ల తయారీ నిర్వహించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి ఎచ్ కృష్ణ మోహన్ రావు తెలిపారు . మెకిన్ ఇండియా ఒకల్ ఫర్ లోకల్ భారత ప్రధాని నరేంద్ర మోడీ వారి పిలుపు మేరకు విద్యార్థులకి స్వయం ఉపాధి లో సాంకేతికత పరిజ్ఞానం జోడించలనే సంకల్పం తో ఎల్ ఈ బల్బ్ కి అవసరం అయిన డ్రైవర్ ఏ సి రెసిస్టార్ రెక్టిఫైర్ ఐ సి మరియు ఎల్ ఈ డి లైట్స్ జోడించి ఇంట్లో వాడుకునే బల్బ్ ల తయారి చేయడం నేర్పించారు. సుమారు వంద బల్బ్ లు తయారు చేశారు. పాఠశాల లో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయురాలు సరిదేన అరుణ విద్యార్థులకి పది వెల విలువ కలిగిన డిక్షనరి లను పంపిణి చేశారు. విద్యార్థుల కి డిక్షనరి పుస్తకాలను పంపిణీ చేసిన అరుణను పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఉపాద్యాయులు అభినందనలు తెలిపారు. ఇట్టి కార్య క్రమంలో సైన్స్ ఉపాద్యాయులు చౌల లక్ష్మీ నారాయణ, ఉపాద్యాయ బృందం చాంద, నాగ రాజు, బి గంగ మోహన్, లక్ష్మీ, రవూఫ్ లు తదితరులు ఉన్నారు

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం

## టీ.ఈ.జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల, అధికారుల సమస్యలన్నీ పరిష్కారామావుతాయని టీ.ఈ.జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జెనరల్ ఏలూరు శ్రీనివాస్ రావు లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీ.ఎన్.జీ ఓ.ల జిల్లా సంఘ భవన్ లో పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు. కొద్ది రోజుల ముందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రస్తుత ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలయిన పెండింగ్ డి.ఏ.లు, పీ.ఆర్.సీ, సీ.పి.ఎస్.రద్దు, ఈహెచ్ యస్ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపుల మరియు వివిధ శాఖల సమస్యలపై చర్చలు జరిపామన్నారు. ముఖ్యమంత్రి తాము చర్చించిన సమస్యలపై సానుకూలంగా స్పందించారని, తమది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ,వచ్చే ఆర్థిక సంవత్సరం అంటే మరో రెండు మూడు నెలల్లో పెండి బిల్లులు లేకుండా చేస్తామని , అన్ని సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చాన్నారు. అలాగే వచ్చే ఏప్రిల్ లేదా మే మాసం లో రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా ఎల్.బి. స్టేడియంలో భారీ సదస్సు నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. టీ.జి.ఉద్యోగ సంఘాల జేఏసీ ఎల్లప్పుడూ ప్రభుత్వం లో భాగస్వామ్యంగా ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ను అభివృద్ధి పథంలో అగ్రగామిగా చేయడానికి అహర్నిశలు కృషిచేస్తామని తెలిపారు. అనం తరం టీ.ఎన్.జీ.ఓ.ల జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవి బాబు టీ పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సమస్యలను వివరిస్తూ పరిష్కారం కోసం టీ.ఈ.ఉద్యోగ జేఏసీ రాష్ట్ర నేతలు చేస్తున్న కృషి పట్ల కృతజ్ఞతలు తెలిపారు. టీ ఉద్యోగుల జేఏసి జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి,, గెజిటెడ్ అధికారుల జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షుడు కందుకూరు రవి బాబు, పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా పక్షాన జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, నాల్గవ తరగతి ఉద్యోగుల పక్షాన జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జెనెరల్ ఏలూరు శ్రీనివాస్ రావు, టిజిఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు సత్యనారాయణ, తదితరరాష్ట్ర నాయకులని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో టీ గెజిటెడ్ అధికారుల సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు సత్యనారాయణ, టీ.ఈ.జేఏసి.జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవి బాబు, పెన్షనర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, టీ.ఎన్.జీ.ఓ.కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్, ఖమ్మం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, టిజిఓ జగిత్యాల జిల్లా కార్యదర్శి మామిడి రమేష్, పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, సహ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, క్లాస్ ఫోర్ సంఘం అధ్యక్షులు చంద్రయ్య, వేణు, టిఎన్జిఓ మరియు టిజిఓ నాయకులు జిల్లా, వివిధ యూనిట్ల, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

---

# ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా ప్రచారం నిషేధం

## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఈ నెల 27న జరిగే మెదక్ నిజామాబాదు కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25.02.2025 సాయంత్రం 4.00 గంటల నుండి 27.02.2025 సాయంత్రం 4.00 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని, బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు, ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జింగ్ ల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు జిల్లా లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

---

# దుబ్బరాజన్న బ్రహ్మోత్సవాలకు వేళాయే..

సారంగాపూర్ ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లాలోని పెంబట్ల కోనాపూర్ గ్రామ ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం దుబ్బ రాజన్న జాతర బ్రహ్మోత్స వాలు సోమవారం ఉదయం ప్రత్యేక పూజలతో సాయంత్రం స్వస్తి పుణ్యాహవచన అంకురార్పణ కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్స వాలు ప్రారంభించారు . స్థల పురాణం : స్వామి వారి బ్రహ్మోత్స వాలకు అత్యంత విశిష్టత కలిగి ఉన్న దాదాపు 200 సంవత్సరాల క్రితం స్వామివారి స్థలపురాణం పరిశీలిస్తే పెంబట్ల గ్రామానికి చెందిన ఒక వైశ్యుడు, ఒక వద్మశాలి ఇద్దరు కలిసి కట్టెల నిమిత్తము ప్రస్తుతం ఆలయం ఉన్న చోట దట్టమైన అడవి ప్రాంతం ఉండేది. అక్కడ కట్టెలు సేకరిస్తుండగా లింగా కారంలో స్వామివారు కనిపిం చారు. ఈ విషయాన్ని గ్రామా నికి చెందిన తమ్మల్ల సాంభ య్యకు విషయం చెప్పినారు. సాంబయ్య స్వామివారు వెలిచిన చోట చిన్న పందిరిని ఏర్పాటు చేశారు. కొద్దిరోజుల తరువాత పందిరి స్థానంలో సాంబయ్య దానిపై పెంకుటిల్లు నిర్మించారు. తదనంతరం సాంబయ్య కుమార్తె దుబ్బమ్మ పెంకుటిల్లు స్థానంలో ఆలయ నిర్మాణం చేశారు. అనంతరం 1982లో దేవాల యంను దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిధిలోకి తెచ్చి ఆలయ చైర్మన్‌గా సారంగాపూర్ గ్రామానికి చెందిన కొండ్ర మల్లారెడ్డి మొదటగా చైర్మన్గా నియమితు లయ్యారు. వరుసగా 2 పర్యాయాలు ఆలయ చైర్మన్ గా కొనసాగిన మల్లారెడ్డి తరువాత సుప్రీం కోర్టు ఆదేశాలతో ఆలయ వంశ పారంపర్య స్తులైన దుబ్బమ్మ కుంటుంబ సభ్యులకు వెల్లింది. ప్రస్తుతం ఆలయానికి వ్యవస్థాపక ధర్మకర్తగా పొరండ్ల శంకరయ్య బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆలయం దినది నాభివృద్ధి చెందుతూ భక్తులు సమర్పించిన విరాళాలు, కానుకలతో పలు కార్యక్రమాలు అమలు చేశారు. ఆలయ ప్రాంగణంలో శ్రీ వేంక టేశ్వర స్వామి. అలివేలు మంగ, పద్మా వతి ఆల యాలతోపాటు సీతారామాలయం. నవగ్రహ మండవం ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణాలు జరిగాయి. ప్రతి ఏడాది ఆదాయం 70 లక్షలు దాటడంతో ఆలయాన్ని హైదరాబాద్ దేవాదాయ శాఖ కమీష నర్ పర్యవేక్షిస్తున్నారు. దాదాపు 3 నుంచి 4 లక్షల భక్తులు నాతర మహోత్స వాలకు తరలివస్తారు. నిజామా బాద్, ఆదిలాబాద్, కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్పెల్లి, జన్నారం తదితర చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు మొక్కులు తీర్చు కోవడానికి తరలి వస్తారు. జాతర బ్రహ్మోత్స వాల ఏర్పాట్లపై ఇప్పటికే అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించి ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య శిబిరం భక్తులకు చలువ పందిర్లు, పోలీస్ బందో బస్తు ఏర్పాట్లు డీఎస్పీ రఘు చందర్, సీఐ క్రిష్ణా రెడ్డి ఎస్సై దాత్తాద్రి పరిశీలించారు , జగిత్యాల నుండి ప్రత్యేకంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పొరండ్ల శంకరయ్య, ఆలయ కార్య నిర్వాహణాధికారి వి. అనూష తెలిపారు

---




# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి కోసం బీర్పూర్‌లో నిర్విరామంగా ప్రచారం

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో మండల బిజెపి కార్యకర్తల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థులు కొమురయ్య అంజిరెడ్డి విజయం కోసం బీర్పూర్ బిజెపి కార్యకర్తలు నిర్విరామంగా కృషి చేస్తున్నారు. సోమవారం రోజు మండలంలోని కళాశాలలో పాఠశాలల్లో ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేసి విజయానికి దోహదపడాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారంలో మాట్లాడుతూ దేశమంతా బిజెపి హవా నడుస్తుందని నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం ఒక బీజేపీ వలన సాధ్యమవుతుందని నిరుద్యోగులకు అండగా నిలబడడం కోసం పట్టభద్రుల అభ్యర్థిగా అంజిరెడ్డి ముందుకు వచ్చాడని ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడానికి కొమురయ్య ఎల్లప్పుడు ముందు ఉంటారని ఆలోచించి ఎమ్మెల్సీ ఓట్ వేయాలని మీకు సమస్యలు వచ్చినప్పుడు మీకు అండగా ఉండే అభ్యర్థులు బిజెపి అభ్యర్థులని మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపి అభ్యర్థులకు వేసి గెలిపించాలని కోరుతున్నట్టు బిజెపి మండల అధ్యక్షుడు నరసయ్య, ఎమ్మెల్సీ మండల ప్రచార ఇన్చార్జ్ గర్శకుర్తి రమేష్ తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ రోజున ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఈనెల 27న జరిగే మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు. ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు, డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# మాజీ సర్పంచ్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో రాజారాం మాజీ సర్పంచ్ ఎడిపల్లి సత్తమ్మ ద్వాదశ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

# అంబేద్కర్ విగ్రహం చుట్టూ వెలిసిన దుకాణాలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**-మున్సిపల్ అధికారులు లక్షలు వెచ్చించి నిర్మించిన పార్కు షాపుల కోసమా అని ప్రశ్నిస్తున్న ప్రజలు**

**-ఎటువంటి అనుమతులు లేకున్నా వెలసిన దుకాణాలు**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

వేములవాడలోని దక్షిణ కాశీగా పేరు పొందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ముందు భాగంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం చుట్టూ షాపులు వెలిసాయి అసలే ఆలయం ముందు ట్రాఫిక్ ఇబ్బందులు రాజన్న భక్తులు ఎదుర్కొంటున్నారు దీనికి తోడుగా ఇప్పుడు షాపులు వెలవడం ద్వారా యాత్రికులకు ఇంకా ఇబ్బంది గురయ్యే అవకాశం ఉంది ఈ షాపులు ఎవరి పర్మిషన్ తో పెట్టారో ఇంతవరకు తెలవదు ఇప్పటికైనా ఈ షాప్ లో తొలగించి రాజన్న భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రజలు



కోరుతున్నారు ఈ షాపులు ఎవరి పర్మిషన్ తో వెలిశాయో ఇంతవరకు అర్థం కావడం లేదు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఈ షాపులను తొలగించాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## వేములవాడకు వెళ్లిన మున్సిపల్ కార్మికులు

మెట్ పల్లి, ప్రభాతవార్త:



వేములవాడలో మహాశివరాత్రి జాతర సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో పారిశుద్ధ్య పనులు నిర్వహించటానికి మెట్పల్లి మున్సిపల్ నుండి పారిశుద్ధ్య సిబ్బంది సోమవారం తరలి వెళ్లినట్లు మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు వేములవాడ దేవస్థానం పరిధిలో కేటాయించబడిన రోడ్లను, పారిశుద్ధ్య పనులు నిర్వహిం చడానికి మెట్పల్లి నుండి పారిశుద్ధ సిబ్బందిని పంపడం జరుగుతుందని, అక్కడ సమర్థవంతంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించి రావాలని కార్మికులకు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ ,నిజాం, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గౌడ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులను సన్మానించిన బీసీ నాయకులు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గీతా కార్మిక సహకార సంఘం నూతన అధ్యక్షులుగా పూదారి సుధాకర్ గౌడ్ మరియు ఉపాధ్యక్షులుగా చర్లపెల్లి రాజేశ్వర్గౌడ్ ఎన్నికైన సందర్భంగా వారిని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మెన శంకర్ జిల్లా అధ్యక్షులు నల్ల వెంకటేశ్వర్లు బీసీ సంక్షేమ సంఘం డివిజన్ ముఖ్య సంఘ నాయకులు ఘనంగా శాలువతో సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ రాబోకు రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశ భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్ సాదుల్లా అంజయ్య జిందం ప్రతాప్ బాస నరసింహారావు నాగరాజు గంగోని సురేష ముంజె సత్యనారాయణ నందకిషోర్ దేవేందర్ శ్రీనివాస్ జావిద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రైమరీ ప్రధానోపాధ్యాయుల సభ్యత్వ నమోదు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మెట్‌పల్లి డివిజన్ లో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ సభ్యత్వం నమోదు కార్యక్రమం విజయవంతంగా చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సభ్యత నమోదులో మెట్పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ప్రధానోపాధ్యాయుల సభ్యత్వం విజయవంతంగా నిర్వహించామని జిల్లా మొత్తం సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని విజయభాస్కర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అచ్చ విజయభాస్కర్ , జిల్లా కార్యదర్శి సాతల నరసయ్య వివిధ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు సహకరించాలి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపుకు పట్టభద్రులు సహకరించాలని బిజెపి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని మేడిపల్లి, సత్తక్కపల్లి, వేంపేట్, చింతల పెట్, చౌలమద్ది, కొండ్రి కర్ల, కోనరావుపేట్, జగ్గాసాగర్, మెట్ల చిట్టాపూర్, రంగారావుపేట్,ఆత్మకూర్, ఆత్మనగర్, బండ లింగాపూర్, విటంపేట్, గ్రామాలలో ఆయా గ్రామాల ప్రభారీ లతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రులను కలిసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అయిన అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల మండల కన్వీనర్ జంగిటి శ్రీధర్ ,ఆయా గ్రామాల ప్రబారీలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## పట్టణ పరిశుభ్రతకు కార్మికుల కృషి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణ పరిశుభ్రతకు మున్సిపల్ కార్మికులు కృషి చేస్తున్నారని,పారిశుధ్యం మెరుగుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 10 వ వార్డులో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి సోమవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. ప్రజలు చెత్తను వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందివ్వాలని, ఇంట్లో నుండి వచ్చే తడి చెత్త ద్వారా సేంద్రియ ఎరువు తయారుచేసి పట్టణంలోని నాటిన మొక్కలకు వేయడం జరుగుతుందని, పొడి చెత్తను పొడి వనరుల సేకరణ కేంద్రానికి తరలించడం జరుగుతుందని తెలిపారు .పట్టణ పారిశుధ్యం, పరిశుభ్రత, స్వచ్ఛత కోసం మున్సిపల్ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. అలాగే పురపాలిక ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు స్వచ్ఛ సర్వేక్షన్ 2024 సర్వే ప్రారంభమైందని, ప్రజలందరూ మెట్పల్లి మున్సిపాలిటీ చేసే పారిశుధ్య పనులను ఫీడ్ బ్యాక్ మొబైల్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్ ఉపయోగించి అభిప్రాయము తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు , ముజీబ్, నిజాం, అశోక్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి కోసం ప్రచారం

ప్రభాత వార్త ఎలిగేడు:



ఉమ్మడి మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఎలిగేడు లో ఉన్న పట్టభద్రుల ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలను పరిష్కారం చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు మాజీ సర్పంచులు అర్చన పెల్లి వెంకటేశ్వరరావు బాలసాని పరుశరాములు గౌడ్ తిరుపతి గౌడ్ నాయకులు బూర్ల వెంకట సత్యం అమ్ముల రమేష్ ను పాల్గొన్నారు

## ఎక్స్పోజర్ విజిట్ విహారయాత్ర కు వెళ్లిన బీర్పూర్ పాఠశాల విద్యార్థులు

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో శనివారం రోజున ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు మరియు స్వచ్ఛ భారత్ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం ఆధ్వర్యంలో పీఎం.శ్రీ పథకంలో భాగంగా ఎక్స్పో జర్ విజిట్ విజ్ఞాన విహార యాత్రకు పిల్లలను తీసుకొని వెళ్లడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు, ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండలంలో ఉన్న అభయ అరణ్యం జింకల పార్క్, మరియు కవ్వాలలోని సైన్స్ మ్యూజియం, జంతు ప్రదర్శనశాలను సందర్శించడం జరిగిందని, అనంతరం నిర్మల్ జిల్లాలో ఉన్న కడెం ప్రాజెక్టు నిర్మాణం, విద్యార్థులకు ప్రత్యక్షంగా పడవపై ప్రయాణం ,సందర్శించడం ఆనందించడం , తర్వాత ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ విద్యార్థులకు అవగాహన చేస్తూ తరగతి గదిలో పాఠంలో విన్న దానికంటే ప్రత్యక్షంగా చూసింది ఎక్కువ జ్ఞానాన్ని జ్ఞాపకశక్తిని పెంచుతుందని మరియు సైన్స్ పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంపొందిస్తుందని మరియు కడెం ప్రాజెక్టు నిర్మాణం , అడవులు,గురించి అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఈ విహారయాత్ర లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయురాలు మైన రమాదేవి, భోగ నాగరాణి , కందుకూరి లలిత, వంట సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించాలి

## ట్రైనింగ్ నోడల్ అధికారి సీపీఓ శ్రీనివాసా చారి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



శాసనమండలి ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించాలని ట్రైనింగ్ నోడల్ అధికారి, సీపీఓ శ్రీనివాసా చారి అన్నారు. ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయ్నాలో సోమవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్ లకు పోలింగ్ నిర్వహణ పై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారి, సీపీఓ శ్రీనివాసా చారి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో పట్టబధ్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 28 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామనీ తెలిపారు. నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. పోలింగ్ విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఈ నెల 26వ తేదీన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి సామాగ్రి తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర సరైన బ్యాలెట్ పత్రాలు, ఓటరు జాబితా, ఇతర ముఖ్యమైన పోలింగ్ సామాగ్రి చెక్ లిస్ట్ తయారు చేసుకొని అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రం పరిసరాలను చెక్ చేసుకోవాలని అన్నారు. 100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎటువంటి ప్రచారం జరగడానికి వీలు లేదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద డమ్మీ బ్యాలెట్ అతికించాలని, కేంద్రాల్లో సీసీటీవీ కెమెరా లేదా వెబ్ కాస్టింగ్ ద్వారా సర్వే లెన్స్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. దివ్యాంగులు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ప్రాధాన్యతతో ఓట్లు వేసే విధంగా చూడాలన్నారు. 100 మీటర్ల పరిధిలో ఓటర్ సహాయ కేంద్రానికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ ను గుర్తించి, జాబితాలో అతని పేరు చెక్ చేసుకోవాలని సూచించారు. ఎడమచేతి చూపుడు వేలుకి ఇంక్ పెట్టాలని అన్నారు. పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పాస్ బుక్ , పాన్ కార్డు ఆధార్ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, యూడి ఐడి, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు గుర్తింపు కోసం ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ నాడు ఉదయం ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు చూపించాలని, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీజ్ చేయాలని, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు ఉండేలా పేపర్ అతికించాలని, ఓటర్ సీక్రసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే 10 గంటలకు, 12 గంటలకు, 2 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని, సెక్టర్ అధికారులు ఈ బాధ్యతను తీసుకోవాలన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, 3.55 గంటలకు 4 గంటలకు పోలింగ్ ముగుస్తుందని ప్రకటించాలని అన్నారు. చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనలు ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, ప్రతి ఒక్క సిబ్బంది తన మాన్యువల్ ను ఒకటికి రెండు సార్లు పరిశీలించు కోవాలని , విధులను పక్కగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అన్నారు. శిక్షణలో పీఓ 40, ఏపీఓలు 40, ఓపీఓలు 88, మైక్రో అబ్జర్వర్స్ 15 మంది పాల్గొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం మొత్తం ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మాస్టర్ ట్రైనర్లు మహేందర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకై నాయకుల ఇంటింటా ప్రచారం

గంభీరావుపేట: ప్రభాతవార్త:



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను గెలిపించాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రం లో బిజెపి నాయకులు సోమవారం ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇంచార్జ్ మద్దుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పట్టభద్ర ఓటర్లను నేరుగా కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించారు. బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యమని ప్రచారం ద్వారా వివరించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్, సీనియర్ నాయకులు రాజు గౌడ్, పత్తి స్వామిరాజ్, రాజిరెడ్డి, రాము సర్వోత్తమ్, ఎర్ర భాస్కర్, నరసింహులు, రమేష్, కోక్కు దేవేందర్ లతోపాటు పలువురు ప్రచారంలో పాల్గొన్నారు.

## ఘనంగా జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని బాబాయి చేరువు తండా గ్రామములో సోమవారం రోజు జగదాంబ సేవాలాల్ మహారాజ్ దేవాలయ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఆలయ పూజారి మండల పూజారులతో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఈరోజు గ్రామస్తులంతా కలిసి వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాజు నాయక్, అర్చకులు దర్శింగ్ మహారాజ్, అలు వాల పుండరికం పంతులు ఆధ్వర్యంలో హోమ గుండాలు, వేదమంత్రాలతో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి వార్షికోత్సవ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య లక్ష్మి ఉక్లనాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు భూక్య గజన్ లాల్ నాయక్ భూక్య సంతోష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య మదన్ లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్, గ్రామ పెద్ద మనిషి నునవత్ జవహర్ లాల్ నాయక్, ఫీల్డ్ అస్టెంట్ రాజు, ఉక్లనాయక్, బానోత్ పెద్ద రాజు, అజ్మీరా గోవింద్, భూక్య ప్రకాష్, బానోత్ గోపాల్, మూడవత్ బలరాం, భరత్ గ్రామ మహిళలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది,

## ఉరి వేసుకొని వృద్ధుడు మృతి

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన ముంజంపల్లి అంజయ్య 73 అనే వృద్ధుడు సోమవారం తన ఇంటి వద్ద ఉన్న మామిడి చెట్టుకు నైలాన్ దాడుతూ ఉరి వేసుకొని మృతి చెందినట్లు జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు ఎస్సై కథనం ప్రకారం మృతుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండేవాడని మృతుడి భార్య కూడా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స చేయించిన నయం కాకపోవడం మృతిని కూడా కడుపునొప్పి కీళ్ల వ్యాధులు రావడం తో జీవితంపై విరక్తి చెంది సోమవారం ఉరివేసుకొని మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు మృతుని భార్య ముంజంపల్లి కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పార్టీ బలోపే దానికి మరింత కృషి చేయాలని ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా అన్నారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా సమీక్ష సమావేశం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆలిండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతు ఇండియా లో ఒక లక్ష మహిళా కాంగ్రెస్ మెంబర్ షిప్ చేపించి తెలంగాణ ను మొదటి స్థానంలో నిలబెట్టి నందుకు జిల్లా అధ్యక్షులను అభినందించారు. మహిళా కాంగ్రెస్ మెంబర్ షిప్ లో రాజన్న సిరిసిల్ల జిల్లాను దేశంలో 10 వ స్థానంలో నిలిపినందుకు కాముని వనిత ని ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ,మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## సాగునీరు లేక ఎండుతున్న పంట పొలాలు

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో వరి పంట పొలాలకు సాగునీరు లేక పొట్ట పూత దశలో ఉన్న పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు కొద్దీపాటి నీళ్లు ఉన్న కరెంట్ కొరతలు ఎక్కువైనయని అంటున్నారు రైతులు బాబాయి చెరువు తండా గ్రామంలో మాలోత్ తిరుపతి నాయక్ తన పొలాన్ని గోర్లు మేకలకు గేదెలకు ఆహారంగా విడిచిపెట్టినట్టు తెలియజేశాడు ఈ సందర్భంగా రైతు తిరుపతి మాట్లాడుతూ ఎండుతున్నటువంటి పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించి ఎండిన పంటలకు నష్టపరిహారం వచ్చేవిదంగా ప్రభుత్వానికి నివేదికలు పంపి రైతులను ఆదుకోవాలని అన్నారు

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యత పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బ్యాంకు ఖాతా యొక్క ఆవశ్యకత పొదుపు పథకాలు, బీమా పథకాల ఉపయోగాలను ఈ సందర్భంగా విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్బీఐ కౌన్సిలర్ రమేష్ భారత్ డిపాజిట్ల రకాలు, సైబర్ నేరాలు మరియు అవి జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏటీఎం కార్డు యొక్క ఉపయోగాలు, యూపీఐ ఖాతాలు, వివిధ రకాలైన పొదుపు పథకాల గురించి క్షుణ్ణంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్ ,కామర్స్ విభాగం అధ్యాపకులు ఎ.మనోహర్, కే .మహేష్ , ఎం.జగన్నాథం, ఐక్యూఎసి కో ఆర్డినేటర్ ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ శ్రావణ్ లతోపాటు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని ఓబులాపూర్ లో క్రీడాకారులకు సోమవారం క్రికెట్ అందించారు. గ్రామానికి చెందిన యువకుడు ఉమ్మెంతల మహిపాల్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర ఆరోగ్యానికి క్రీడలు ఎంతో అవసరం అన్నారు. క్రికెట్ క్రీడాకారులకే కాకుండా గ్రామంలో ఎవరికి ఏ అవసరమున్నా తోచిన సాయం అందిస్తానని తెలిపారు . క్రీడా కారులు మహిపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు .

# బీర్పూర్ మండల పట్టభద్రుల చూపు ఎవరి వైపు..?

-గతంలో కంటే అత్యధికంగా పట్టభద్రుల ఓట్లు నమోదు
-మండలంలో మొత్తం 595 పట్టభద్రుల ఓట్లు..
-అంతుపట్టని బీర్పూర్ పట్టబద్రుల నాడి..

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం జిల్లాలో నూతన ఏర్పడిన చిన్న మండలం అయినప్పటికీ గతంలో కంటే ఈసారి పట్టబద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసేందుకు ఉత్సాహంగా అత్యధికంగా పట్టబద్రుల ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. మండలంలో మొత్తం పట్టభద్రులు ఓట్ల సంఖ్య 595. బీర్పూర్ మండలంలో పురుషులు స్త్రీలు మొత్తం పట్టభద్రులు కలుపుకొని 595 ఓట్లు నమోదు చేసుకున్నారు. ఉపాధ్యాయుల ఓట్లు 25. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓట్లు మండలంలో అన్ని పాఠశాలలో ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఓట్లు కలుపుకొని మొత్తం మండలంలో 25 ఓట్లు వరకు నమోదు చేసుకున్నారు. బీర్పూర్ మండల పట్టభద్రుల చూపు ఎవరి వైపు..? వివరాల్లోకి వెళితే గతంలో కంటే మండలంలో పట్టబద్రులు ఉత్సాహంగా ఓటు హక్కు ఉండా చేపించుకోవడంతో ఈ పట్టభద్రులంతా నూతన ఓటు హక్కు నమోదు చేసుకున్న వారు ఎవరికి మద్దతుగా నిలబడతారు అన్నది అంతుచిక్కని ప్రశ్నగా ఉందని ఎవరు ఎవరికి ఓటు వేస్తారో తెలియని పరిస్థితి మండలంలో కనిపిస్తుంది. మండలంలో ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనూ రెండు వర్గాలుగా ఉండటంతో ఎవరికి వారు యమునా తీరు అన్నట్టు ఏ వర్గం వారు ఎవరికి ఓటు వేస్తారు తెలియని పరిస్థితి ఉందని ఒకరికి ఒకరు మద్దతు ఇవ్వటం లేదని బీర్పూర్ మండల ప్రజలు చర్చించుకుంటున్నారు ఒకవేళ అదే నిజమైతే నరేందర్ రెడ్డి కి మద్దతు తెలిపే వర్గం ఒకవైపు ఇండిపెండెంట్ అభ్యర్థి కి మద్దతు తెలిపే వర్గం మరోవైపుగా రెండు వర్గాలుగా విడిపోయినట్టు చెప్పుకుంటున్నారు. మండలంలో ఇంకా నాలుగు రోజులలో ఎన్నికలు ఉన్నప్పటికీ ఓటర్లను ఆకట్టుకోవడానికి ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున ప్రచారం ప్రారంభించి మండలంలోని వివిధ గ్రామాలలో ముఖ్య నాయకులను పట్టభద్రులను కలుస్తూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. మరోవైపు ఇండిపెండెంట్ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కూడా బీర్పూర్ మండలంలో మద్దతుగా పరోక్షంగా వేరొక వర్గం వారు మద్దతు తెలుపు తున్నట్టు పట్టబద్రులు చర్చించుకుం టున్నారు. చావ కింద నీరులా ఇండిపెండెంట్ అభ్యర్థి అయినప్పటికీ ప్రసన్న హరికృష్ణకు మద్దతు కూడగట్టడానికి యువకులు నిర్విరమంగా కృషి చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇకపోతే మండలంలో ఇప్పుడిప్పుడే బలపడిన బిజెపి పార్టీ కూడా తమ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డి విజయానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఎవరికి వారు గ్రామాలలో పచ్చీసు ప్రభారి పేరిట టీం లను ప్రకటించి పట్టభద్రులను కలుస్తూ బిజెపి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఏది ఏమైనా మండలంలో ప్రచారంలో ఎంతో కొంత బీజేపీ అభ్యర్థులు ఎవరికి వారు ప్రచారంలో ముందు వరుసలో దూసుకెళ్తున్నట్టు గట్టి పట్టుదలతో తమ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపుకు పకడ్బందీ వ్యూహాలు రచించి వాటి అమలుకు మండల అధ్యక్షుడు నరసయ్య కృషి చేస్తున్నట్టు పట్టభద్రులను ఒకటికి రెండుసార్లు కలుస్తున్నట్టు పట్టభద్రులు చర్చించుకుంటున్నారు .మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఒకరి కంటే ఒకరు నువ్వా నేనా అన్నట్టు చేస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. ఏదేమైనా ఎవరు ఎవరికి ఓటు వేస్తారు ఎవరు ఎవరికి మద్దతు ఇస్తున్నారు ఏ పార్టీ అభ్యర్థికి ఎక్కువ ఓట్లు వస్తాయి అనేది 27 వ తేదీన జరగబోయే ఎన్నిక ద్వారా నిర్ణయం కాబోతుంది. బీర్పూర్ మండలంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు ఓటములలో కీలకంగా మారే అవకాశం ఉందని ఏ మాత్రం నిర్లక్ష్యానికి తావివ్వకుండా పట్టభద్రులు ఎక్కడ ఉన్నా వారిని ఆకట్టుకునే పనుల లోఅన్ని పార్టీల నాయకులు తమ తమ వ్యూహాలను రచిస్తున్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదు

**-జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :





మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలసి మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకో వాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సు లు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారు లదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఒ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత ఆర్డీవోలు మధు సుధను, జీవాకర్ రెడ్డి ,శ్రీనివాస్ ట్రైనింగ్ నోడల్ అధికారి సూపరింటెండెంట్ ఎన్నికల శిక్షకులు,పిఓలు ఓపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం
## శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం

**-పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే**

ఓదెల ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తన కుటుంబ సమేతంగా పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించినారు అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కుటుంబ సమేతంగా తిలకించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ శ్రీమల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో అభివృద్ధి చేయుటకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో పెద్దపల్లి ప్రాంత ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్, ఆలయ ఈవో బి సదయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య, ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ చొప్పరి రాజయ్య, మాజీ సర్పంచ్ అంకం రమేష్, నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, రెడ్డి రజినీకాంత్ చింతం కుమారస్వామి, నాగపూరి రవి,అజ్జు, రాకేష్,కుమార స్వామి, దేవేందర్, వీరయ్య, గోపతి సదానందం, నర్సింగం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావేత్త నరేందర్ రెడ్డి గెలిపించాలి

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



అందరికి సుపరిచితుడు విద్యావేత్త నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపు కోదండ రామాలయం వద్ద గ్రౌండ్ లో సోమవారం వాకర్స్ అసోసియేషన్ వారిని కలిసి పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార ఇంచార్జ్ నాగేశ్వరరావు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి అవకాశం కల్పించాలని కోరారుఅదే విదంగా 2019 పట్టభద్రుల ఎన్నికలలో ప్రాంతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా నన్ను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించారు నా స్థానంలో కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి అల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి ని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు.

## శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో
## ఘనంగా సైన్స్ ఎక్స్‌పో

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

పరిశోధనలతోనే వైజ్ఞానిక ప్రగతి మెరుగుపడుతుందని పరిశోధనలపై విద్యార్థులకు ఆసక్తిని పెంచడం కోసం విద్యార్థులకు సైన్స్ విషయాలపై అవగాహన పెంచడం కోసం సైన్స్ ఎక్స్ పో ఉపయోగపడుతుందని పాఠశాల కరస్పాండెంట్ రాజిరెడ్డి తెలిపారు. సోమవారం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల్లో ఖలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెంట్ సహకారంతో ఇస్రో , డి ఆర్ డి ఓ ,సంబంధించిన మోడల్స్ శాటిలైట్ రాకెట్స్,మిసైల్స్ ప్రదర్శించి వివరించారు. విద్యార్థులు తయారుచేసిన వర్కింగ్ నాన్ వర్కింగ్ మోడల్స్ వాటి పనితీరును కూడా వివరించారు .విద్యార్థిని విద్యార్థులు సుమారు 200 మోడల్స్ ను తయారు చేశారన్నారు. సైన్స్ ఎక్స్పో విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ప్రవేట్ పాఠశాల విద్యార్థులు తిలకించారు.

## పోలింగ్ ప్రచారం నిషేధం

**48 గంటలపాటు సైలెన్స్ పీరియడ్**

**ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమలు**

**ఎన్నికల మార్గదర్శకాలు పాటించాలి**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పమేలా సత్పతి**

*కరీంనగర్,ప్రభాతవార్త:*

ఈ నెల 27న జరిగే మెదక్ నిజామాబాదు కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో భాగంగా 25న సాయంత్రం 4గంటల నుండి 27 సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలు, ఊరేగింపులు సమావేశాలు నిర్వహించడం, ప్రచారం చేయడం, ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ పంపడంపై



ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందన్నారు. వాటిని దృష్టిలో పెట్టుకుని సైలెన్స్ పిరియడ్ లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్.ఎం.ఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదన్నారు. బహిరంగ సభలు, ఊరేగింపులు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రచారం చేయరాదని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సందేశాలను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే విచారణ జరిపి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు,ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండవద్దని స్పష్టం చేశారు. ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి, ఎంసీసీ, పోలీస్ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జింగ్ ల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కాగా, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సెక్షన్ 126(1)(బి) ఆర్పీ యాక్ట్ 1951 ప్రకారం ఒపీనియన్ పోల్, ఎగ్జిట్ పోల్స్ నిషేధమని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికలు నిర్వహించే ఆయా జిల్లాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని, రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.

## ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

ఈనెల 27న జరిగే మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు వర్తిస్తుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నమోదిత ఓటర్లుగా ఉన్నవారు తమ ఓటు వినియోగించుకునేందుకు ఈ ప్రత్యేక సెలవు వర్తిస్తుందని తెలిపారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర అన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్, అథారిటీలలో పని చేస్తూ గ్రాడ్యుయేట్ ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు, కార్మికులు సైతం వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు యాజమాన్యాలు అనుమతి, వెసులుబాట్లు ఇవ్వాలని కోరారు.ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు షిఫ్టుల సర్దుబాటు, డ్యూటీ గంటల తగ్గింపు, ఆలస్యంగా హాజరుకావడానికి అనుమతి వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రత్యేక సాధారణ సెలవు, వెసులుబాట్లను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని



## పారమిత విద్యార్థులకు రాష్ట్రస్థాయి అవార్డులు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

చుక్క లక్ష్మీభాయి సైన్స్ అవార్డు కౌన్సిల్, హైదరాబాద్ వారి సారథ్యంలో ఇటీవల జరిగిన సైన్స్ టాలెంట్ సర్చ్ పరీక్షలో స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి లో 3 ,6 వ ర్యాంకులు పొందారని ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అవార్డులు సాధించిన విద్యార్థులలో అన్నాడి ఆశ్రిత్, పబ్బతి విద్వాన్ రెడ్డి ఉన్నారు.ఈ సందర్భంగా సైన్స్



టాలెంట్ సర్చ్ పరీక్షలో రాష్ట్రస్థాయి అవార్డులు పొందిన విద్యార్థులను పాఠశాలల చైర్మన్ డా ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేశ్, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, టి . య ం న్ . వి . ర వ ం ణ , హన్మంతరావు, సమన్వయకర్తలు నాగరాజు,రాము, గైడ్ టీచర్ మహేందర్ లు పాల్గొన్నారు

## పెన్షనర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

*తిమ్మాపూర్, ప్రభాత వార్త ఫిబ్రవరి 24:*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో సోమవారం పెన్షనర్స్ అసోసియేషన్ ఎల్ఎండి శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం (2025) వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణోత్సవ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా పెన్షనర్స్ జిల్లా అధ్య క్షులు పెండ్యాల కేశవరెడ్డి హాజరై, పెన్షనర్స్ జిల్లా, ఎల్ఎండి యూనిట్ కార్యవర్గ సభ్యులతో కలిసి నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మానికి అతిథులుగా ఎస్బిఐ బ్యాంక్ ఎల్ఎండి బ్రాంచ్ అసి స్టెంట్ మేనేజర్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు పెండాల కేశవరెడ్డి, ఉపాధ్యక్షులు చల్ల మోహన్ రెడ్డి, నాగుల రాజారాం, సుధాకర్, పెన్షనర్స్ ఎల్ఎండి యూనిట్ అధ్యక్షులు రావుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జి.జె శాంతికుమార్, గౌరవ అధ్యక్షులు సి.హెచ్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మన్నే జయచందర్, డి. నారాయణ రెడ్డి, సిహెచ్ కృష్ణారెడ్డి, వై. రాజయ్య ఎండి హసన్, జె. డేవిడ్ లతో పాటు పెన్షనర్స్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు, పెన్ష నర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘన స్వాగతం......

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.. ఆయన వెంట మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఉన్నారు.






## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి.

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..**

*మానకొండూర్, ప్రభాతవార్త:*

ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్



కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచారం జోరుగా చేపట్టారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించుకుంటే ఎల్లవేళలా మనకు అందుబాటులో ఉంటారని, సమస్యలను సత్వరం పరిష్కరిస్తారన్నారు. ప్రతిపక్షాల మాయమాటలకు మోసపోవద్దని, కాంగ్రెస్ పాలనలో పట్టభద్రులకు మేలు జరుగుతుందని చెప్పారు. నరేందర్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోండ్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, కత్తి మల్లయ్యగౌడ్, నందగిరి మల్లేశం, కోండ్ర అర్జున్, తాళ్ల కిరణ్, తాళ్ల నరేష్, రొడ్డ అంజయ్య, పిట్టల వెంకన్న, కోండ్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల అభ్యున్నతే ధ్యేయంగా 24 గంటలు పని చేస్తా

**మొదటి (I) ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి**

**విన్నూత్న రీతిలో సైకిల్ యాత్ర చేస్తూ ప్రచారం**

**నిర్వహించిన ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పిడిశెట్టి రాజు**

*చిగురుమామిడి, ప్రభాత వా*

భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు దివ్య ఆశీస్సులతో, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆశీస్సులతో నిరుద్యోగ సమాజం కోసం అహర్నిశలు కష్టపడుతానని,పట్టభద్రుల అభ్యున్నతే ధ్యేయంగా 24 గంటలు పనిచేస్తానని ఒక్క అవకాశం ఇవ్వాలని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు అన్నారు. మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి వాళ్ళ ప్రతినిధిగా మండలిలో అడుగుపెడితే వారి సమస్యల,హక్కుల పట్ల పట్టభద్రుల వాణిని ప్రభుత్వానికి మరింత సమర్థవంతంగా ప్రతి ధ్వనించవచ్చునన్న ధృఢ సంకల్పంతో మీకు సేవ చేయడానికి ముందుకు వస్తున్నానని అన్నారు. విన్నూత్న రీతిలో సైకిల్ యాత్ర చేస్తూ ప్రచారం నిర్వహించారు. తన గెలుపు రాబోయే తరంలో సమాజంలో గుణాత్మకమైన మార్పు కోసం పరివర్తన కోసం తపీస్తూ రాజకీయంలోకీ రావాలనుకునే ఒక మార్గనిర్దేశకంగా మారుతుందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది అత్యంత శక్తి వంతమైనటువంటి ఆయుధమని దానిని ఉపయోగించి భవిష్యత్ రాజకీయ మార్పునకు సాక్షిగా నిలవాలని అందుకోసం పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. విధ్యను వ్యాపారమయం చేసి రాజకీయ ఉద్యోగం కోసం పాకులాడే వ్యక్తులు ఒక వైపు ఉండగా అదే విధ్య కోసం విధ్యలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పడం కోసం తన ఉద్యమ జీవితాన్ని త్యాగం చేసినటువంటి వ్యక్తిని కాబట్టి విజ్ఞులైన పట్టభద్రులు జాగ్రత్తగా అలోచించి ఓటు అనే వజ్రాయుధం ద్వారా ఒక కొత్త తరం రాజకీయానికి నాంది కావాలని చిగురుమామిడి మండలం లో విలేకరుల సమావేశం లో పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో శంకర్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో..
# అర్ధరాత్రి కత్తులతో.. దొంగల హల్‌చల్..

### 70తులాల బంగారం.. 7లక్షల నగదు చోరి..

### సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎసిపి శ్రీనివాస్‌జీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో గత 10ఏళ్లుగా ఏనాడు జరగని రీతిలో, ఆదివారం అర్ధరాత్రి 11.30గంటల ప్రాంతంలో పట్టణంలోని ప్రతాపవాడకు చెందిన ప్రతాప రాఘవరెడ్డి, సత్యనారయణ స్వీట్ హౌస్ ఇంట్లోకి ముగ్గురు దొంగలు ప్రవేశించి, కత్తులతో చేతులను గాయపర్చి, గొంతుకలపై కత్తులు పెట్టి హల్‌చల్ చేసిన సంఘటన హుజురాబాద్ పాత తాలూకా పరిధిలో తీవ్ర భయాందోళనకు గురిచేసింది. ఈ సంఘటన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. రాత్రి 11.30గంటల ప్రాంతంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి, ఇంటి యజమాని రాఘవరెడ్డి, అతని భార్య వినోద, కూతురు మానసల మెడపై కత్తులు పెట్టి, పీక కోస్తామని బెదిరించి, ఇంట్లోని బీరువాల తాళాలు తీయించి, లాకర్లలో ఉన్న 70 తులాల బంగారు అభరణాలు, 7లక్షల రూపాయల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ముగ్గురి సెల్‌ఫోన్ తీసుకెళ్లి దొంగలు ఆరుబయట పడేసినట్లు తెలియవచ్చింది. సుమారు అరగంట పాటు ఇంటిలో బెదిరింపులతో బీభత్సం సృష్టించిన దొంగలు ఇంట్లోకి ఎవరు రాకుండా దర్వాజాలు మూసివేసి, ఆరుబయట పక్కా ఇండ్ల వాళ్లకు శబ్దం వినపడకుండా కరెంట్ మోటర్ ఆన్ చేసినట్లు తెలిపారు. సంఘటన జరిగిన విషయాన్ని రాఘవరెడ్డి, తన మిత్రుల ద్వారా హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించగా, విషయం తెలుసుకున్న సిఐ తిరుమల్ గౌడ్, సిబ్బందితో వచ్చి, గాయపడ్డ వారిని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఉదయం సంఘటన స్థలానికి హుజురాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ (ఎసిపి) సిహెచ్ శ్రీనివాస్‌జీ క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్స్, వేలిముద్రల నిపుణులతో సంఘటన స్థలానికి చేరుకుని, అన్ని కోణాల నుండి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి యజమాని రాఘవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారంగా.. రాత్రి 11గంటల సమయంలో ముగ్గురు వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారని, కత్తులు మెడపై పెట్టి బెదిరించి, టవల్‌తో నోళ్లు, కాళ్లు, చేతులు కట్టి వేసి, డబ్బులు ఎక్కడ దాచిపెట్టారో..

చెప్పాలంటూ..? భయకంపితులను చేసారని ఆయన తెలిపారు. తన కూతురు మెడపై కత్తి పెట్టి చంపుతామని బెదిరించడంతో, బంగారం, నగదు ఉన్న బీరువాలు తీసామని, మొత్తం అంత సర్దుకుని, తన కొడుకు, కోడలు ఉండే రెండో అంతస్థులోకి

చొరబడేందుకు ప్రయత్నించగా, పైన ఎవరు లేరని, అంతలా అయితే వెళ్లి చూడండి అని అనేసరికి దొంగలు పైకి వెళ్లలేదని ఇంటి యజమాని రాఘవరెడ్డి తెలిపారు. దొంగలు వెళ్లిపోయిన వెంటనే మా కుమారులకు ఫోన్ చేసి, జరిగిన విషయం చెప్పామని, ఆ తదుపరి 100కు డయల్ చేసామని తెలిపారు. అరగంట పాటు దొంగలు నానా హంగామా సృష్టించి భయకంపితులను చేసారని, కత్తులతో తమ చేతులను గాయపర్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఆరు రోజుల క్రితమే తన కూతురు మానస అమెరికా నుండి పుట్టింటికి రాగ, అమె ఒంటిపై ఉన్న బంగారం ఆమె వెంట తెచ్చుకున్న నగదు మొత్తం గుర్తించి తెలిసిన వారే ఈ చోరికి పాల్పడి ఉండి ఉంటారని ప్రతాపవాడకు చెందిన పలువురు వాపొతున్నారు. దొంగలు ఇంటి వెనుక నుండి ఇంట్లోకి చొరబడి నీళ్ల మోటర్‌ను ఆన్ చేసి, చుట్టుపక్కల నళ్లాలు విప్పిపెట్టి, పడుకునే వారిని మెలుకువ వచ్చే విధంగా తలుపు శబ్దం చేయడంతో, తలుపును తీసి చూసే క్రమంలో దొంగలు లోపలికి చొచ్చుకువచ్చారని, ఇదంతా పథకం ప్రకారమే జరిగినట్లు డాగ్ స్క్వాడ్ నిపుణులు చెబుతున్నారు. ఈ సంఘటనపై హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్‌జీ, సిఐ తిరుమల్ గౌడ్, డాగ్ స్క్వాడ్ అధికారులు క్షణ్ణంగా పరిశీలించి, వేలిముద్రలు సేకరించి, దొంగలు ఏ రూట్‌న వచ్చారు.. ఏ రూట్‌లో వెళ్లిపోయారు.. వారి అడుగులను

జాగిలాలతో గుర్తించారు. దొంగలు ఇంటి ముందు నుండి రంగనాయకుల గుట్ట వైపుగా, సీసీ కెమెరాలు లేని దారిని ఎంచుకుని, ప్రజలు ఎక్కువగా ఉండరని, ఆ దిశగా వెళ్లినట్లు తెలుస్తుంది. ఈ సంఘటనపై ఎసిపి శ్రీనివాస్‌జీ స్పందిస్తూ.. ఈ దోపిడిలో స్థానిక వ్యక్తుల ప్రమేయం ఉంటుందని, తక్కువ సమయంలోనే దోపిడి కేసును చేదిస్తామని, బాధితుల సొమ్ము, నగదు రికవరీ చేయిస్తామని ఎసిపి తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆరుబయట శబ్దాలు వస్తే.. తలుపులు తీయడం, ఆరుబయట లైట్లు వేయడం చేయకూడదని, కిటికి సందులోంచి ఎద్దైన దృశ్యాలు గుర్తించి, వెంటనే 100కు డయల్ చేయాలని, కొత్తగా

అనుమానస్పద వ్యక్తులు కనిపించిన సమాచారం అందించాలని ఎసిపి విజ్ఞప్తి చేసారు. ఇంటి యజమాని రాఘవరెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తిరుమల్ గౌడ్ తెలిపారు.







# పాడి రైతులు బాగుంటేనే..
# పాడి పరిశ్రమలు వృద్ధి చెందుతాయి..

## చైర్మన్ బండారి మారుతి

### 82కుటుంబాలకు పుస్తె మట్టెలు అందించడం.. సంతృప్తిగా ఉంది

### నిత్యం 40వేల లీటర్ల పాలు సరఫరా చేస్తున్నాం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఏ రాష్ట్రంలోనైన, ఏ ప్రాంతంలోనైన పాడి పరిశ్రమ విరజిల్లిన చోట ఆ ప్రాంతం సుభిక్షంగా, సుఖశాంతులతో వర్ధిలుతూ ఉంటుందని, రైతాంగం సంతోషంగా ఉంటేనే.. రాష్ట్ర అభివృద్ధి పథంలో నడుస్తుందని, పాడి రైతులు బాగుంటేనే.. పాడి పరిశ్రమలు, డైరీలు అభివృద్ధి చెందుతాయని ఎస్ఆర్‌కె డైరీ చైర్మన్ బండారి మారుతి అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లి (కోరపల్లి) ప్రాంతంలోని ఎస్ఆర్‌కె డైరీ ప్రథమ వార్షికోత్సవాన్ని పాడి రైతులు, డైరీ సిబ్బంది అధ్యాత్మిక గురువుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎస్ఆర్‌కె డైరీ చైర్మన్ బండారి మారుతి ముఖ్య అతిథిగా హాజరైన అధ్యాత్మిక గురువు జమ్మికుంట అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామిని మారుతితో పాటు డైరీ జనరల్ మేనేజర్ జనగామ రాజేందర్‌రావులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మారుతి మాట్లాడుతూ ఎస్ఆర్‌కె ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే కరీంనగర్ జిల్లా ప్రాంతంలోని నలుమూలాల నుండి సుమారు 8వేల మంది రైతులు తమ డైరీలో సభ్యత్వం తీసుకుని పాలు పంచుకుంటున్నారని, నిత్యం 30వేల లీటర్ల పాలు స్థానిక సేకరిస్తూ, మరో 10వేల లీటర్ల పాలు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని, తెలంగాణలోని 8జిల్లాల పరిధిలో నిత్యం ఎస్ఆర్‌కె డైరీ పాలు, పెరుగు, పాల ఉత్పత్తిలు విక్రయిస్తున్నామని, ఒక్క సంవత్సరంలోనే 40వేల లీటర్ల పాల సేకరణ చేసిన ఏకైక డైరీ ఎస్ఆర్‌కె డైరీ అని మారుతి అన్నారు. చాలా డైరీలు ఈ టార్గెట్‌కు రావాలంటే, సుమారు 5సంవత్సరాల కాలం పడుతుందన్నారు. తమ డైరీ పరిధిలో ఆరుగాలం కష్టించి, పాడి గేదేల (బర్రెలు) కొనుగోళ్లకు, ఆవుల కొనుగోళ్లకు వారికి ముందస్తుగా లోన్లు ఇస్తున్నామని, ఇప్పటికి 200 కుటుంబాలకు పైగా గేదేల కొనుగోళ్లకు లోన్లు ఇవ్వడం జరిగిందన్నారు. పాడి రైతుల ఇండ్లలో ఆడపిల్లల పెళ్ళిళ్లకు తమ ఎస్ఆర్‌కె డైరీ పక్షాన ఇప్పటికి 82 కుటుంబాలకు బంగారు పుస్తెలు, వెండి మట్టెలు, పట్టు వస్త్రాలు పెళ్లికి ఒకరోజు ముందే వారికి అప్పగించడం జరుగుతుందని, వారి కుటుంబాలలో తమ సంస్థ ఒకటిగా ఉన్నందుకు తమకు సంతృప్తిని ఇస్తుందన్నారు. మా పాడి రైతులు బాగుంటేనే.. మా డైరీ సంస్థ 10కాలాల పాటు చల్లగా ఉంటుందని డైరీ చైర్మన్ మారుతి రైతులకు అభివాదం చేసారు. డైరీ జనరల్ మేనేజర్ రాజేందర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ నిబంధనలకు లోబడి డైరీ క్వాలిటీ, క్వాంటిటి నాణ్యత ప్రమాణాలకు కట్టుబడి నిర్వహిస్తున్నామన్నారు. సంస్థలో పనిచేస్తున్న సిబ్బందికి డైరీలో సభ్యత్వం పొందిన రైతులకు భీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. పాడి పరిశ్రమను నమ్ముకుని ముందుకు పొదామనుకున్న రైతులు నిరుద్యోగ యువతి, యువకులు ముందుకువస్తే.. వారికి తమ డైరీ పక్షాన గేదేల కొనుగోళ్లకు నిబంధనలకు లోబడి ఆర్థిక సహాకారం అందించడం జరుగుతందని మేనేజర్ రాజేందర్ రావు తెలిపారు. సిరిమల్లె జయేందర్ గురుస్వామి మాట్లాడుతూ ఈ ప్రాంత పాడి రైతులకు చేయుతనిస్తూ, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఎస్ఆర్‌కె డైరీ యాజమాన్యానికి రైతుల పక్షాన జయేందర్ గురుస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందితే, ఈ ప్రాంత రైతులకు, నిరుద్యోగ యువతి, యువకులకు, ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.





## హుజూరాబాద వార్త



# తెలంగాణ సంస్కృతిక సారధి వైస్ చైర్మన్‌గా..
# మైనార్టీ వర్గానికి ఎంపిక చేయాలి..

### జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ;;

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాంస్కృతిక కళాకారుల వైస్ చైర్మన్‌గా మైనార్టీలను ఎంపిక చేయవల్సిన అవసరం ఎంతైన ఉందని, అన్ని సామాజిక వర్గాలకు అవకాశం ఇచ్చినప్పుడు మైనార్టీ వర్గానికి ఎందుకు అవకాశం ఇవ్వకూడదని, తక్షణమే రాష్ట్ర సర్కారు మైనార్టీలకు కళాకారుల వైస్ చైర్మన్ పదవి కట్టబెట్టాలని రాష్ట్ర జెడిఎస్ కార్యదర్శి వడ్లూరి వాసు సోమవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. హుజురాబాద్‌లో



విలేకరులతో మాట్లాడుతూ ఎస్సిలకు కేటాయించిన వైస్ చైర్మన్ పదవిని తునికరించిన నేపథ్యంలో, కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు అవకాశం ఇవ్వాలని జనతా దళ్ (సెక్యూలర్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు డిమాండ్ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన మైనార్టీ వర్గాలలో ఉన్న అత్యుత్తమమైన తెలంగాణ యాస, భాషను ప్రతిబింబించేలా రాష్ట్ర ప్రజానికానికి గత 25 సంవత్సరాలుగా అహర్నిశలు తన పాటలతో తెలంగాణ చైతన్యాన్ని నూరి పోస్తున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రానికి తెలంగాణ కళాకారుడు, మహ్మద్ రహీంను రాష్ట్ర కళాకారుల వైస్ చైర్మన్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఒకటికి పదిసార్లు పరిశీలించి, మైనార్టీ బిడ్డకు ఈ అవకాశం కల్పించి, రాష్ట్ర ప్రభుత్వానికి మైనార్టీలపై ఉన్న ప్రేమను నిరూపించుకోవాలని వాసు విజ్ఞప్తి చేసారు. కళాకారుల సంక్షేమమే.. రాష్ట్ర సంక్షేమంగా.. తెలంగాణ మాండలిక భాషే రహీం ఊపిరిగా.. కళారంగాన్ని ముందుకు తీసుకుపోతున్న రహీంకు ఈ అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి వాసు వడ్లూరి విజ్ఞప్తి చేసారు.

# కమలాపూర్ లో ఎస్ఎస్‌సి విద్యార్థులకు
# ఓరియంటేషన్ కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంజెపి (బాలుర) ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల కోసం ఒక రోజు ఓరియెంటేషన్, ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు రాబోయే ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలలో 100 కు వంద మార్కులు సాధించాలనే మంచి లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ప్రావిణ్యా సూచనల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి ప్రతి మండల కేంద్రంలో ఇలాంటి కార్యక్రమాలు చేయించాలని సూచించారని మండల విద్యాశాఖ అధికారి కె. శ్రీధర్ పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందించే సూచనలు, సమాచారం సరిగ్గా వినియోగించుకుని ఉత్తమ శ్రేణిలో ఎక్కువ మంది 100 కు వంద మార్కులు సాధించే ప్రయత్నం చేయాలని సూచించారు. పరీక్షలకు మిగిలిన 24 రోజులు ఉత్తమంగా ఉపయోగించుకోవాలని, శ్రద్ధగా అధ్యయనం చేయడం మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వించేలా అద్భుతమైన ఫలితాల కోసం ప్రయత్నించాలని అతను విద్యార్థులను ప్రోత్సహించాడు. తెలుగులోని ఐదు "ఎస్" సూత్రాల ప్రాముఖ్యతను కూడా వివరించారు. సమయపాలన (సమయ నిర్వహణ), సాధన(సరైన ఆహారం), సాలా (సానుకూల వైఖరి), సాకాసిట్టం (మంచి చేతివ్రాత), సినిమాలు, మొబైల్ ఫోన్లు, క్రికెట్ వంటి పరధ్యానాన్ని నివారించాలని అతను విద్యార్థులకు సలహా ఇచ్చాడు. బదులుగా విజయం సాధించడానికి వారి అధ్యయనాలపై దృష్టి పెట్టండని విద్యార్థులకు ఎంఈఓ శ్రీధర్ సూచించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంజెపి బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ డా. టి. రవీందర్, నిపుణులు విష్ణుమూర్తి, భూపులింగం, పండరి వాసు, శివశంకర్, శ్రీనివాస్, రమేష్, నర్సింగరావు, సిఆర్పిలు సుభాష్, శ్రీనివాస్, కరుణ, ఏంఐఎస్ కో ఆర్డినేటర్ నాగేంద్ర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి చిత్తశుద్ధితో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కృషి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



గోదావరిఖనిలోని వ్యాపార కేంద్ర్మాలైన లక్ష్మినగర్, కల్యాణ్‌నగర్‌లో అభివృద్ధికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని మాజీ కార్పొరేటర్లు బాలరాజు, తిరుపతి, లక్ష్మణ్ అన్నారు. సోమవారం గోదావరిఖని లక్ష్మినగర్, కల్యాణ నగర్ వ్యాపార కేంద్రం కూడలి వద్ద సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్‌ల చిత్ర పటాలకు వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏనాడూ గోదావరిఖని వ్యాపార కేంద్రాల అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. రామగుండం ఎమ్మెల్యేగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గెలిచాక ముందుగా గోదావరిఖని వ్యాపార కేంద్ర్మాలైన లక్ష్మినగర్, కల్యాణ్ నగర్‌ల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించి ముందుకు సాగుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రూపు రేఖలను మార్చేందుకు వ్యాపార కేంద్ర్మాలైన లక్ష్మినగర్, కల్యాణ్ నగర్‌లో 33 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ డ్రైన్, సిసి రోడ్డు పనులను చేపడుతున్నారని, వ్యాపారులు, బిల్డింగ్ ఓనర్లు కొంత ఇబ్బందులకు గురవుతున్న అభివృద్ధి పనులకు ఎవరూ అభ్యంతరం తెలపకుండా అభివృద్ధి సహకరిస్తుండడంతో చిత్తశుద్ధితో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారని అన్నారు. కొన్ని రోజులు ఇబ్బందులకు ఓర్చైనా వ్యాపార కేంద్రాలు లక్ష్మినగర్, కల్యాణ్ నగర్ అభివృద్ధి వ్యాపారస్తులు, బిల్డింగ్ ఓనర్లు కాంక్షిస్తున్నారని అన్నారు. ఈ అభివృద్ధి పనులతో కొద్ది రోజుల్లో వ్యాపార కేంద్రాల్లో గతంలో ఎదురైన సమస్యలన్నీ పరిష్కారమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణ, పతంగి రవి, ఆర్.సత్యనారాయణ, దోతి సత్తయ్య, గుండా రమేష్, గడ్డం సత్తయ్య తదితరులున్నారు.

---

# కాంట్రాక్టు కార్మికులను యథాతథంగా కొనసాగించాలి

**ఎఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ I అధ్యక్షులు ఎం.ఎ.గౌస్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1వ ఇంక్లయిన్, 2, 2ఎ రోడ్లను క్లీనింగ్ పనులు చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను యథాతథంగా కొనసాగించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆర్జీ 1 అధ్యక్షులు ఎంఎ గౌస్ యాజమాన్యాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సోమవారం జిడికె 2వ ఇంక్లయిన్ జోన్ వద్ద ఆయన రోడ్డు క్లీనింగ్ కార్మికులను కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2వ ఇంక్లయిన్ జోన్ పరిధిలో పని చేస్తున్న వారి లొకేషన్‌లు మారుస్తామని అధికారులు పేర్కొనడం సరైంది కాదని, ఈ జోన్‌లో దాదాపు 25 మంది కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా కలిసి మెలిసి యాజమాన్యంకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. జోన్‌లో సజావుగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల లొకేషన్‌లు మార్చడం వల్ల వారు ఇబ్బందులకు గురవుతారని ఆయన అన్నారు. యాజమాన్యం అభిప్రాయాన్ని మార్చుకోవాలని, వారిని యథాతథంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సిఎస్‌పి 1లో ప్రతి షిఫ్ట్‌లో నలుగురు కాంట్రాక్టు కార్మికులు పని చేసే చోట ముగ్గురుతో పని చేయించడం వల్ల ఉన్న వారిపై పని భారం పడుతుందని, అనుకున్న స్థాయిలో విధి నిర్వహణ జరగడం లేదని ఆయన అన్నారు. యాజమాన్యం కార్మికుల సంఖ్య పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సెక్టార్



1లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పని ముట్లు, రక్షణ పరికరాలు యాజమాన్యం ఇవ్వడం లేదని, దీని వల్ల కార్మికులు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు పని ముట్లు ఇవ్వడంతోపాటు రక్షణ పరికరాలు అందించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ ఉపాధ్యక్షులు కోట వెంకన్న, నాయకులు అంజయ్య, మల్లేష్, సువర్ణ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

---

# క్రిసెంట్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని క్రి సెంట్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మండల అధ్యక్షుడు గోపగోని సారయ్య గౌడ్ తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, క్రీసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజహతుల్ల అయాజ్ ,సీఈవో సయ్యద్ తాహ బిలాల్ ,ఎండి జమీరుద్దీన్, అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చే విద్యాసంవత్సరం లీడ్ గ్రూప్ తో అనుసంధానమైన ప్రతి తరగతి గది లో ఎల్ఈడి టీవీ తో డిజిటల్ విద్య విధానం అమలు చేస్తామని ప్రకటించారు. ఫుడ్ ఫెస్ట్ వల్ కార్యక్రమం ప్రాధాన్యత ను తెలియజేస్తూ ప్రస్తుత సమాజంలో పిల్లలు పెద్దలు అందరూ జంక్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారని దీనివల్ల అనారోగ్య పాలవుతున్నారని మనం తీసుకునే ఆహారపు అలవాట్ల పట్ల జాగ్రత్త పడాలని, అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజం వంటలు చేసే నైపుణ్యానికి గిరాకీ పెరిగిందని,ప్రతి ఒక్కరు దీనిపైన కూడా అవగాహన పెంచుకొని ఈ రంగంలో కూడా రాణించడానికి కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు 110 రకరకాల వంటకాలు తయారుచేసి వచ్చిన అతిథులను మంత్రముగ్ధులు చేశారు కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాయమలు మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ మునీర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాజన మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్ మాజీ మార్కెట్ చైర్మన్ జిన్నా రామచంద్ర రెడ్డి, ఏం సి మెంబర్స్, పింగిలి మల్లారెడ్డి. పాఠశాల ప్రిన్సిపల్ నజీర్ వైస్ ప్రిన్సిపల్ జాఫర్ తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

---

# మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షా యంత్రం ప్రారంభించిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి రేమేడియేషన్ ప్లాన్ క్రింద యైటింక్లయిన్‌కాలనీలోని సెక్టార్ 3 డిస్పెన్సరీలో హెచ్‌బిఎ 1సి మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షా యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోమవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హాజరై రిబ్బన్ కట్ చేసి యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్ మాట్లాడుతూ ఈ యంత్రం ద్వారా మధుమేహ వ్యాధిగ్రస్తులకు వ్యాధి నిర్ధారణ కచ్చితమైన, సమయాభావం లేకుండా ఫలితాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిఎం బి.వెంకటయ్య మాట్లాడుతూ ఈ యంత్రం ద్వారా ఉద్యోగుల మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రతి మూడు నెలలకు ఒకసారి పరీక్షకు హాజరు కావడం వలన వ్యాధి యొక్క హెచ్చు తగ్గులు మానిటరింగ్ చేసుకోవడం జరుగుతుందని, అలాగే మధుమేహ వ్యాది నిర్ధారణ యంత్రంను పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా మెడికల్ క్యాంప్‌లలో ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ నర్సింహులు, వకీల్ ఎస్‌ఓటు జిఎం ఎం.రాముడు, వకీలుపల్లి గని అఫిషియేటింగ్ ఏజెంట్ సంతోష్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, వకీలుపల్లి గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారులు సురేష్ బాబు, వేణు, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, వైద్యులు డాక్టర్ చంద్ర శేఖర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, పారా మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---




# వేములవాడకు రామగుండం సిబ్బంది

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని వేములవాడ దేవస్థానానికి భారీ సంఖ్యలో భక్తులు విచ్చేయనున్న దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణలో పాలు పంచుకోవడానికి జిల్లా కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ పారిశుధ్య విభాగం సిబ్బంది సోమవారం తరలివెళ్లారు. పారిశుధ్య పర్యవేక్షకుడు జి. శ్రీనివాస్ రెడ్డి, 25 మంది సిబ్బందితో పాటు ఒక ట్రాక్టర్ కూడా బయలు దేరి వెళ్ళింది. ఈ నెల 28 వ తేదీ వరకు వేములవాడ దేవస్థానం కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణలో పారిశుధ్య విధులు నిర్వహించనున్నారు.

# వృద్ధురాలికి వీల్‌చేర్ అందజేత

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్ మారుతినగర్‌లో నివాసముండే బండారు రమణమ్మ అనే వృద్ధురాలు గత కొంతకాలంగా పక్షవాతంతో బాధ పడుతూ నడవలేని స్థితిలో ఉండగా, ఆమె దయనీయ పరిస్థితి తెలుసుకున్న డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కడమండ శ్రీహరి వృద్ధురాలి విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు హరీష్ రెడ్డికి తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆ వృద్ధురాలికి వీల్ ఛైర్‌ని ఫౌండేషన్ ద్వారా అందించాలని సభ్యులకు సూచించగా, ఫౌండేషన్ ఇన్‌ఛార్జి సిగిరి రాము ఆధ్వర్యంలో సోమవారం వీల్ ఛైర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తిరుమల్, ప్రవీణ్, శ్రీధర్, సిద్దు, బిఆర్ఎస్ 32వ డివిజన్ అధ్యక్షుడు కడమండ శ్రీహరి, 28వ డివిజన్ అధ్యక్షుడు కొండ సురేష్, యూత్ అధ్యక్షులు పోయిల రవి, సుంకరి మహేందర్, రాష్ట్ర మాల మహానాడు మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గంట భబిత తదితరులున్నారు.

# రసాయన, మురికి నీళ్లలోనే భక్తులు పుణ్య స్నానాలు ఆచరించాలా

**ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

మహా శివరాత్రి పండుగ సందర్భంగా గోదావరిఖని వద్ద గోదావరి నదిలో భక్తులు కెమికల్, మురికి నీళ్లలోనే పుణ్య స్నానాలు ఆచరించాలా అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారులను ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఈ నెల 26న జరిగే శివరాత్రి పండుగ సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు పుణ్య స్నానాలు చేసేందుకు స్థానిక గోదావరి నదికి వస్తారని, వారు స్నానాలు చేసేందుకు నదిలో నీరు లేదని, పూర్తిగా ఎండిపోయి ఉందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు.

# బ్రాస్ బ్యాండ్ యూనియన్ మండల అధ్యక్షుడిగా తిరుపతి గౌడ్

**ప్రభాత వార్త ఎలిగేడు:**



ఎలిగేడు మండల బ్రాస్ బాండ్ వర్కర్స్ యూనియన్ మండల సమావేశం సోమవారం జిల్లా అధ్యక్షుడు రాజయ్య అధ్యక్షతన నిర్వహించి మండల నూతన కార్యవర్గాన్ని ప్రకటించారుమండల అధ్యక్షుడిగా ధూళికట్ట గ్రామానికి చెందిన బాలసాని తిరుపతి గౌడ్ గౌరవ అధ్యక్షుడిగా గుజ్జుల నంబయ్య ఉపాధ్యక్షులుగా కవ్వంపల్లి నరేష్ ఈదా కొమురయ్య కార్యదర్శిగా దూట మల్లేశం సహాయ కార్యదర్శిగా గొల్లె లక్ష్మణ్ నేరెళ్ల సది కోశాధికారిగా ఎండి రజ్జబలి లను ఎన్నుకొన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సాహెబ్ హుస్సేన్ లతో పాటు పలువురు పాల్గొన్నారు

## పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్ ను భక్తురాలికి అందించిన పోలీసులు

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు దేవస్థానానికి సోమవారం శ్రీస్వామివారి దర్శనానికి వచ్చిన ఓ భక్తురాలు తన హ్యాండ్ బ్యాగు ను ఆలయంలో మర్చిపోయింది, కాగా ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది మురళి, మధు లు అట్టి బ్యాగును గుర్తించి వెంటనే అవుట్ పోస్ట్ ఏ ఎస్ ఐ చిలుక శ్రీనివాస్ కి సమాచారం అందించారు, దీంతో బ్యాగ్ దొరికిన సమాచారాన్ని మైక్ ద్వారా తెలియజేయగా, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గడ్డం లత కు చెందినదిగా గుర్తించి అట్టి బ్యాగు తోపాటు అందులో నగదు రూ, 43 71, ఆధార్ కార్డు ను ఆమెకు అందజేసినట్లు ఏ ఎస్ ఐ శ్రీనివాస్ తెలిపారు

## మాజీ సీఎం ను కలిసిన బందారపు అజయ్ కుమార్

చొప్పదండి ప్రభాతవార్త,



టిఆర్ఎస్ మాజీ మండల శాఖ అధ్యక్షులు యువజన విభాగం నియోజకవర్గ ఇన్చార్జి బంధారపు అజయ్ కుమార్ గౌడ్ మాజీ ముఖ్యమంత్రి కలిశారు ఈ సందర్ కేసీఆర్ మాట్లాడుతూ నేటితరం యువతకు ఆనాటి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపాలని అన్నారు కాంగ్రెస్ హామీలపై నిలదీయాలన్నారు భవిష్యత్తు తెలంగాణ యువకులైనని అన్నారు గెలుపోవటంలో సహజమని ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రతి సమస్య పైన స్పందించాలని త్వరలోనే పార్టీకి పునర్ వైభవం వస్తుందని అధైర్య పడద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్ మాజీ ఎంపిటిసి పిడుగు తిరుపతి సీనియర్ నాయకులు ఉష్కమళ్ళ మధు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## అసత్య ప్రచారాలతో బిజెపి గెలుపును ఆపలేరు

చొప్పదండి ప్రభాతవార్త,



భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి పై దుష్ప్రచారం చేస్తూ కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తుందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా చొప్పదండి పట్టణంలోని 2 , 3వ వార్డ్ లో పట్టభద్రుల్ని కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే విజయమని అన్ని సర్వేలు చెప్తుంటే ఎలాగైనా ఆ గెలుపును అడ్డుకోవాలని కాంగ్రెస్ చూస్తుందని, ఇప్పటికే ప్రజా క్షేత్రంలో పట్టభద్రుల ఉపాధ్యాయుల సమస్యల పట్ల పోరాటాలు చేసింది బిజెపియేనని గ్రహించిన మేదావులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించి గుణపాఠం చెప్పే విధంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్, మంచికట్ల మల్లేశ్, గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, జిట్ట కుమార్, అనూకారి సాయికృష్ణ, చల్ల అనూష్, గంగు సంపత్, పూదరి మధు, కోటగిరి ప్రశాంత్, శ్రీగాథ హరీష్, కొక్కుల ప్రణీత్, జాగిరి రాజేందర్, కొత్త అఖిల్, బొడిగే ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఆహారపు అలవాట్లపై అవగాహ

చొప్పదండి ప్రభాతవార్త



,గర్భిణీ స్త్రీల ఆహారపు అలవాట్లపై మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మేరకు ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఐ జి డి ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రాజెక్ట్ లో భాగంగా ఢిల్లీ నుంచి వచ్చిన బృందం అంగన్వాడి కేంద్రం2 లో గ్రామంలోని గర్భిణీలు, బాలింతల అత్తలతో ఫోకస్ గ్రూప్ డిస్కషన్ ( ఎఫ్ జి డి )లో భాగంగా వారి యొక్క ఆహారపు అలవాట్లు, అయోడిన్ ఉప్పు పై అవగాహన మరియు వాడే పద్ధతి మరియు వంట విధానం గూర్చి( ఐ జి డి) ఢిల్లీ నుండి వచ్చిన టీం సభ్యులు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐజిడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ మిట్టపల్లి లిటిల్ మండల కోఆర్డినేటర్ వల్లాల ఎల్లా దాస్, నవీన్ అంగన్వాడీ కార్యకర్తలు జి రమ, రామలక్ష్మి గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన ఒడ్నాలరమేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు ఈ మేరకు ఈనెల 23న చొప్పదండి పట్టణంలోని ఉడిపి హోటల్లో తన విధులను ముగించుకొని రాత్రి 10 గంటల తర్వాత ఇంటికి వెళ్లడానికి ఉడిపి హోటల్ ముందు నిల్చడంతో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది ఈ సంఘటనలో ఆయనకు తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు మృతుని బాబాయికి ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించారు ప్రభుత్వ ఆసుపత్రికి మృతుని తరలించారు మృతుని బాబాయి ఇరుకుల శంకరయ్య ఫిర్యాదు మేరకు గుర్తుతెలియని కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు

## సీఎం సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

చొప్పదండ ప్రభాతవార్త

కరీంనగర్లో నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభకు చొప్పదండి మండలం నుండి కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు ఈ మేరకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు ఆధ్వర్యంలో నాయకులు తరలి వెళ్లారు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు గెలిపించాలని పలు కాంగ్రెస్ నాయకులు కోరారు ఆయనకు మద్దతుగా చొప్పదండిమండలం నుండి భారీ సంఖ్యలో పట్టభద్రులను తరలించారు

## జగిత్యాలలో కొత్తిమీర స్పైసీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాలలో కొత్తిమీర స్పైసీ రెస్టారెంట్ ను ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం నాడు ప్రారంభించారు . కొత్తిమీర హోటల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బ్రాంచ్ నీ జగిత్యాల పాత బస్టాండ్ సమీపంలో జగిత్యాలకు చెందిన యువకులు మహిళలు ఈ రెస్టారెంట్ అండ్ మెస్సు ను నిర్వహిస్తున్నారు . కొత్తిమీర బర్తే ఫంక్షన్ హాల్ ను జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రారంభించారు. కొత్తిమీర మెస్ కిచెన్ ను జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. మాజీ జడ్పీ చైర్మన్ వసంత కొత్తిమీర రెస్టారెంట్ కిచెన్ పరిశీలించి నీట్ మెయింటెనెన్స్ను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఆసంపల్లి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్, డైరెక్టర్ అయిలు రమేష్ , సీనియర్ జర్నలిస్టులు సిరిసిల్ల శ్రీనివాస్ , టీవీ సూర్యం , రెస్టారెంట్ పార్ట్నర్స్, ఆసంపల్లి సుజాత, శివ, శివ గణేష్, యూట్యూబ్ స్టార్స్ కీర్తి ,మనీషా , కనపర్తి శ్రీనివాస్, ఎంపీటీసీ శ్రీనివాసు, రాణి, సిరి చందన , కుమార్ మాజీ కౌన్సిలర్ ధర్మరాజు, జగిత్యాల ప్రముఖులు మాధవి , సంజీవరావు తదితరులు పాల్గొన్నారు




## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డిని గెలిపించాలి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



బిజెపి బలపరిచిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డిని గెలిపించాలని జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ పట్టభద్రులను కోరారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో బిజెపి బలపరిచిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ ను కలసి మొదటి ప్రాధాన్యత ఓటును అంజిరెడ్డికి వేయవలసిందిగా కోరడం జరిగింది. అధికార పార్టీ నాయకులకు ఓటు వేస్తే ప్రశ్నించే శక్తి ఉండదని వారు ఎద్దేవా చేశారు. బిజెపి బలపరిచిన అభ్యర్థి గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాచపల్లి వెంకటేష్, పొట్యాల మల్లేష్, రాజ్ కుమార్, విక్రమ్, సమ్మయ్య, ఇతర బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయ ఆరోగ్యంపౌష్టికాహారం పై శిక్షణ తరగతులు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త.



జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం రోజున మహిళ గ్రామ ఐక్య సంఘాల ప్రతినిధులు సబ్ కమిటీ సభ్యులకు ఆరోగ్యంపౌష్టికాహారం పై ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది ఈ శిక్షణ తరగతులకు జిల్లా సెర్ప్ ఫామ్ డిపియం సుదం వెంకటేష్ హాజరయ్యారు దైనందిన కార్యక్రమంలో రోజు వారి ఆహారపు అలవాట్లు మారడం రెడీమేడ్ ఆహారం కల్తీ ఆహారపు అలవాట్ల వలన ఎక్కువగా అనారోగ్యం పాలవడంతో హస్పత్రుల చుట్టూ తిరిగి ఖర్చుల పాలవడం జరుగుతుందని అందువల్ల ఆరోగ్యంగా ఉండాలంటే మంచి నాణ్యమైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆయా కుటుంబాలు ఆనందంగా ఉంటాయని అన్నారు గ్రామాల్లో ముఖ్యంగా మహిళలకు వారి కుటుంబ సభ్యలకు మంచి ఆహారం పొందడం నాణ్యమైన కూరగాయలు ఎలా వాడాలి వాటిని ఏ విదంగా ఉపయోగించాలానే అంశాలను గ్రామ సమాఖ్య సిబ్బంది సభ్యులు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు అనంతరం సభ్యులతో జెండర్ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో మండల ఎపియం వోదెల గంగాధర్ సి.సి.లు.పి.గంగారాం బి.రవీందర్ పి.విద్యాసాగర్ జి.శ్రీనివాస్ రూరల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు.సత్తవ్వ అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు దేశావేని.గంగజల కార్యదర్శిలు భారతి జమున కోశాధికారిలు శ్రీలత సుమలత లతో పాటు రెండు మండలాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు సభ్యులు సిబ్బంది హాజరయ్యారు

# యూత్ ఐకాన్‌గా నిలుస్తున్న శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు

**- ఘనంగా శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు జన్మదిన వేడుకలు**

ముత్తారం, ప్రభాతవార్త.



శ్రీపాద ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు రాష్ట్ర యువతకు ఐకాన్‌గా నిలుస్తున్నారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీనుబాబు జన్మదిన వేడుకలను ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు, వృద్ధులకు, నిరాశ్రయులకు, అన్నార్థులకు, అభాగ్యులకు శ్రీపాద ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు అండగా ఉంటూ వారికి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అంతేగాకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకు పోయి ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తూ ప్రజా సేవ చేస్తున్నారని అన్నారు. ఎన్నో సామాజిక సేవా, ప్రజా సేవా కార్యక్రమాలు చేపడుతున్న దుద్దిళ్ల శ్రీనుబాబు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజీద్ పాషా, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మండల బిసి సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, సీనియర్ నాయకులు బియ్యాని శివ కుమార్, తూటి రఫీ, లక్కం ప్రభాకర్, దాసరి చంద్రమౌళి, గోవిందుల ఆనంద్, తాళ్లపల్లి కుమార్, సింగర్ వీణ, సమ్మయ్య, తాటిపాముల శంకర్, మల్యాల రాజయ్య, తీగల సత్యనారాయణ, తోడేటి శశి కుమార్, ఆకోజు అశోక్, యూత్ నాయకులు అను ప్రశాంత్, అనంతుల రజనీకాంత్, సాదా స్వామి, బర్ల రాజు, అనవేన తిరుపతి, సాయి గౌడ్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



కాంగ్రెస్ యువ నాయకులు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ ముత్తారం మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కేశనపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీనుబాబు ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, మాజీ యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బియ్యాని శివ కుమార్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కేశనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెగడ కుమార్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కిర్రు కిర్రు మంటున్న ఓపెన్ జిమ్ పరికరాలు

**- నిర్వహణ లేక తుప్పు పడుతున్న వైనం**

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో ఓపెన్ జిమ్ పరికరాలు కిర్రుకిర్రుమంటున్నాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకునే వారిని ఉద్దేశించి వారు వ్యాయామం చేసుకునేందుకు ప్రతిమ స్వచ్ఛంద సంస్థ లక్షల రూపాయలు వెచ్చించి గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయం మెట్ల వద్దనున్న ప్రకృతి వనం దగ్గర ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసింది. అయితే ప్రస్తుతం అక్కడ వ్యాయామం చేసేందుకు వచ్చే వారికి నిరాశే ఎదురవుతుంది. ఓపెన్ జిమ్ పరికరాలపై నిర్వహణ కరువవ్వడంతో లక్ష రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన పరికరాలు తుప్పు పట్టిపోతున్నాయి. దీనిపై కనీసం పట్టించుకునే నాథుడే కరువవ్వడంతో నట్లు బొల్టు ఊడిపోయి కొన్ని పరికరాలైతే కింద పడిపోయిన దుస్థితి ఏర్పడింది. అయితే ఊడి కింద పడిపోయిన వాటిని పక్కన పెట్టడమే తప్ప తిరిగి అమర్చిన పరిస్థితి లేదు. దీంతో జిమ్ పరికరాలు వదులుగా మారి నిరుపయోగంగా మారుతున్నాయి. జిమ్ పరికరాలు నిరుపయోగంగా మారడంతో లక్షల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరవుతుందని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఓపెన్ జిమ్ పరికరాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వార్త కథనానికి స్పందన

కొనరావుపేట, ప్రభాతవార్త.






వార్త కథనానికి స్పందన లభించింది. 'కుంగిన కాజ్ వే... భయాందోళనలో వాహనదారులు' అనే శీర్షికన ఫిబ్రవరి 24, 2025న వార్త జాతీయ దినపత్రికలో కథనం ప్రచురితమైంది. కొనరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై ఉన్న కాజ్‌వే కుంగింది. ప్రధాన రోడ్డుపై గత కొన్నేళ్ల క్రితం నిర్మించిన ఈ కాజ్‌వే ప్రస్తుతం శిథిలావస్థకు చేరడం, మలకపేట రిజర్వాయర్ నుంచి లీకేజీ వాటర్ ఈ కాజ్‌వే మీదుగా నిరంతరం ప్రవహించడంతో పూర్తిగా దెబ్బతింది. దెబ్బతిన్న ఈ కాజ్‌వే మీదుగా వాహనాల రాకపోకల కారణంగా కుంగడంతో కాజ్‌వే ఎప్పుడు పూర్తిగా కూలిపోతుందోనని వాహనదారులు భయాందోళనకు గురవుతుండగా, ఈ సమస్యపై వార్త జాతీయ దినపత్రికలో కథనం ప్రచురించడం జరిగింది. దీనిపై రాజన్న సిరిసిల్ల వేములవాడ సబ్ డివిజన్ ఆర్అండ్‌బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శాంతయ్య స్పందించారు. సిరిసిల్ల నుంచి కొనరావుపేట మండలంలోని మరిమడ్ల గ్రామానికి రహదారి మంజూరు అయ్యిందని, అందులో భాగంగా ఈ కాజ్‌వే నిర్మాణం పనులు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం వాహనదారులకు ఇబ్బందులు ఎదురవ్వకుండా ఉండేందుకు తాత్కాలికంగా మరమ్మత్తులు చేపడుతామని పేర్కొంటూ ఆదేశాలు ఇచ్చారు.

## ఘనంగా శ్రీమన్నారాయణ శ్రీ లహరికృష్ణ మహిమ దిన వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలో శ్రీమన్నారాయణ శ్రీ లహరికృష్ణ మహిమ దిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. శ్రీమన్నారాయణ శ్రీలహరి కృష్ణ ఉపదేశములను భక్తులు ఈ సందర్భంగా జ్ఞాపకం చేసుకున్నారు. ఆ ఉపదేశములను ఉచ్చరిస్తూ ప్రబోధించారు. ఒకే దేవుడు, ఒకే దేశం, ఒకే సిద్ధాంతం, మానవులందరూ ఒక్కటే, మనమంతా ఆయన సృష్టేనని, జాతి, మత, కుల బేధములను పరిచి ప్రజలందరూ సోదరభావంగా జీవించాలని ఆభగవానుని ఉపదేశాలను ప్రబోధించారు. లహరి కృష్ణ భక్తులు ఈ వేడుకల్లో గోదావరిఖని, ముత్తారం, కేశనపల్లి, గుర్రంపల్లి, యైటింక్లయిన్‌కాలనీ, మంచిర్యాల, సిసి శ్రీరాంపూర్, నార్లాపూర్, కరీంనగర్ పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన వసతులు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్**

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం మహాశివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అన్నదాన సత్రం, రాజన్న జల ప్రసాదాన్ని పరిశీలించారు. అన్నదాన సత్రంలో వంట గదిని పరిశీలించారు. భక్తులను వారి యోగక్షేమాలు, అన్నం, కూరలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. జల ప్రసాదం వద్ద ఓపెన్ డ్రైనను పూడ్చాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో శానిటేషన్ ఎప్పటికప్పుడు చేయాలని తెలిపారు. అనంతరం బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించారు.

## రైతులు సేంద్రియ వ్యవసాయ విధానాలు పాటించాలి

**-మండల రైతు సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య**

చందుర్తి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

రైతులు సేంద్రియ వ్యవసాయ విధానాల ద్వారా పండించిన పంటతో భూమితో పాటు ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిలుక పెంటయ్య అన్నారు. సోమవారం చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రైతులకు సేంద్రియ ఎరువుల వాడకం పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సేంద్రియ వ్యవసాయ విధానాలతో రైతులకు కలిగే లాభాలను వివరించారు. అవగాహన సదస్సుకు ప్రోత్సాహాన్ని అందించిన రైతులు వరికెల బాబురావు, చంటి బాపురావు, పోజరాజు తిరుపతి, రవీందర్ రెడ్డి, ఏరెడ్డి రాజిరెడ్డి, దుదిల్లా లచ్చిరెడ్డి లను ఆయన శాలువతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలోమండల రైతు సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కొమ్ము శంకర్, రమేష్ రావు, రామస్వామి, మోహిని, మహేష్, రాములు, మహేష్, తిరుపతి, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షా యంత్రం ప్రారంభించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియా వకీలుపల్లి గనికి సంబంధించి రేమేడియేషన్ ప్లాన్ క్రింద యైటింక్లయిన్‌కాలనీలోని సెక్టార్ 3 డిస్పెన్సరీలో హెచ్‌బిఎ1సి మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షా యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోమవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హాజరై రిబ్బన్ కట్ చేసి యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్ మాట్లాడుతూ ఈ యంత్రం ద్వారా మధుమేహ వ్యాధిగ్రస్తులకు వ్యాధి నిర్ధారణ కచ్చితమైన, సమయాభావం లేకుండా ఫలితాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ నర్సింహులు, వకీల్ ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, వకీలుపల్లి గని అఫిషియేటింగ్ ఏజెంట్ సంతోష్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, వకీలుపల్లి గ్రూప్ ఇంజినీర్ చంద్ర శేఖర్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పారా మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి

## ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ అలజపూర్ శ్రీనివాస్

మంథనిరూరల్‌ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొము రయ్య లను భారీ మెజారిటీ తో గేప్లించాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ అలజపూర్ శ్రీనివాస్, బీజేపీ మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డిలు కోరారు. సోమవారం మంథని బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధం కోసం మంథని అసెంబ్లీ నియోజకవర్గం లోని మండలాల వారీగా సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరచాల్సిన బాధ్యత బిజెపి కార్యకర్తలపై ఉందని వారు పేర్కొన్నారు. బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలని సూచనలు ఇస్తూ ఓటర్లందరు బిజెపి బలపరచిన అబ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి నీలకంఠం పాండు, అసెంబ్లీ కన్వీనర్ మచ్చగిరి రాము, మంథని టౌన్ అధ్యక్షులు మండల అధ్యక్షులు వీరబోయిన రాజేందర్, సబ్బని సంతోష్ నాంపల్లి రమేష్, బోగోజు శ్రీనివాస్, నారమళ్ళ కృష్ణ, సామల అశోక్ , సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.

---

## మేడిపల్లి భూముల ఎంజాయ్మెంట్ సర్వేనీ అడ్డుకున్న రైతులు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ మేడిపల్లి శివారులోని భూములను ఎంజాయ్మెంట్ సర్వే కోసం వచ్చిన రెవెన్యూ అధికారులను రత్నాపూర్ గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం మేడిపల్లి శివారులోని భూములను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడానికి నోటీసులు విడుదల చేసిన విషయం విధితమే. దీని విషయంపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు సోమవారం రోజు ఫీల్డ్ మీదికి వచ్చిన రెవెన్యూ అధికారులను గ్రామ రైతులందరూ కలిసి అడ్డుకున్నారు. ఈ సర్వే చేసేందుకు రైతులందరూ నిరాకరించారు ఈ భూములను ఇచ్చే ప్రసక్తే లేదని అధికారులతో తమ గోడు వెళ్లబుచ్చుకున్నారు. దీంతో అక్కడికి వచ్చిన అధికారులు తమ పై అధికారులతో ఈ విషయంపై చర్చించి అధికారుల సూచన మేరకు అక్కడి నుండి వెళ్లిపోవడం జరిగింది. అనంతరం రైతులందరూ కలిసి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి అసిస్టెంట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చి ఆర్డిఓ ను కలిశారు. ఈ కార్యక్రమంలో రైతులు కొండు లక్ష్మణ్, మండల శంకర్, భద్రపు కృష్ణమూర్తి, భద్రపు శ్రీనివాస్, బర్ల వెంకన్న, కొవ్వూరి సురేష్, గేల్లు కృష్ణ, మండల శ్రీనివాస్, జక్కుల



శివకుమార్, జక్కుల సది, తోట్ల రాయమల్లు, దాసరి నరేష్, ఎరుకలి బక్కయ్య, కొప్పుల కృష్ణకర్, మేడగొండ మహేష్, మధుకర్, బెజ్జల రాజయ్య, కండె గట్టయ్య, శ్రీనివాస్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

---

## కాకతీయ విద్యార్థులకు చేతిరాత పోటీల్లో రాష్ట్రస్థాయి పురస్కారాలు

రామగిరి ప్రభాతవార్త:



అక్షర పౌండేషన్ హైదరాబాద్ వారు డిసెంబర్ నెలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి చేతివ్రాత పోటీల్లో కాకతీయ హై స్కూల్ బేగంపేట్ విద్యార్థులు రాష్ట్రస్థాయి బహుమతులు సాధించారు. విజేతలకు ఆదివారం భారతి విద్యా పరిషత్ హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్, గ్రాపాలజిస్ట్ శివరామ ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు .టాప్ టెన్ విజేతల్లో కాకతీయ విద్యార్థులు వర్షిని(2వ), దీక్షిత (3వ), సహస్వి (6వ), ఐశ్వర్య(9వ), రాష్ట్రస్థాయిలో నిలిచి పురస్కారాలు అందుకున్నారు. పురస్కార వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయురాలు మమత, రజితలు పాల్గొన్నారు బహుమతులు సాధించిన విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిశోజు శ్రీధర్ అభినందించారు.

## ఘనంగా యువ నాయకులు దుద్దిళ్ళ శ్రీను బాబు జన్మదిన వేడుకలు

మంథనిరూరల్‌ప్రభాతవార్త:

రాష్ట్ర ఐటీ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీను బాబు జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సెగ్గం రాజేష్ ఆధ్వర్యంలో మంథని ముత్యాలమ్మవాడలో బేతేలు ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో మంథని ప్రజలకు అండగా ఉండాలని ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించరూ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శశి భూషణ్ కాచే, వోడ్నల శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, పెరవేణి లింగయ్యా యాదవ్, అజీమ్ ఖాన్, రాం రాజశేఖర్, ఎల్లంకి వంశీ, ఆకుల శ్రీనివాస్, మంథని రాకేష్, పెంటరీ రాజు, ఇందారపు అనిల్, జక్కం రంజిత్, అర్ల జ్ఞాని, రమేష్, నారాయణ, బూడిదా రంజిత్, అలిం, వరుణ్, తదితరులు పాల్గోన్నారు.

## ఎక్లాస్పూర్‌లో శీనుబాబు జన్మదిన వేడుకలు

మంథనిరూరల్‌ప్రభాతవార్త:



మంథని మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామంలో రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను జన్మదినం సందర్భంగా సోమవారం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాధారపు నితీష్ ఎన్ ఎస్యుఐ మండల అధ్యక్షుడు జంజర్ల శైలేంద్ర ఆధ్వర్యంలో ఎక్లాస్ పూర్ జడ్పిహెచ్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో ఐఎన్టియుసి జాతీయ నాయకులు పేరావేనా లింగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ పెండ్లి చైతన్య ప్రభాకర్ రెడ్డి, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అర్థం సదానందం యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, ఎస్సి సెల్ మండల ఉపాధ్యక్షులు ఆర్ల నారాయణ, మాజీ వార్డ్ సభ్యులు నల్ల రాజశేఖర్, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు నాంపెల్లి సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంథని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు జంజర్ల రాకేష్, బూడిద రంజిత్, ఆర్ల వికిల్, బూడిద రమేష్, పంచిక హర్షవర్ధన్, రాదండి సాయికళ్యాణ్, ఉడుత రాజుకుమార్, బొడ్డు జెశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత సూత్రాల అశ్విత

ఓదెల ప్రభాత వార్త:

ఓదెల మండలం అక్షర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ హైదరాబాద్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లాలోని నోబెల్ హైస్కూల్లో పెద్ద కల్వలో సూత్రాల అశ్విత తండ్రి పేరు సూత్రాల సంపత్ సుమలత గ్రామం కొమురె మండలం ఓదెల రాష్ట్రస్థాయి అవార్డు సాధించిన సూత్రాల అశ్విత కు సౌత్ ఇండియన్ హ్యాండ్ రైటింగ్ డైరెక్టర్ ఎండి మీరజ్ అహ్మద్ చేతుల మీదుగా సూత్రాల అశ్విత కు రాష్ట్ర స్థాయి అవార్డు అందజేసినారు.



# మంథని వార్త

## మంథని లో పండుగలా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

మంథని ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీను బాబు జన్మదినోత్సవాన్ని సోమవారం మంథని లోకాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పండుగల నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేకును స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపించేశారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలొ పలువురు కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. అదేవిధంగా స్థానిక ప్రధాన చౌరస్తాలో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్, కీ.శే దుద్దిళ్ల శ్రీపాదరావు తనయుడు, మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తమ్ముడు శ్రీను బాబు మంథని నియోజకవర్గ ప్రజల ప్రతి కుటుంబం లో ఒక బాధ్యతగల చిన్న కొడుకుగా అనుక్షణం ప్రజలని కంటికి రెప్పలా కాపాడుకుంటూ.. ఈ ప్రాంత యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అయిలి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, శశి భూషణ్ కాచే, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ రమ సురేష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరంబట్ల సంతోషిణి, మార్పుక నిహారిక, ఒడ్నల ప్రవల్లిక, ఆయేషా, జక్కం రంజిత్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ప్రత్యేక ఆర్టీసి బస్సులు

మంథని ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంథని ఆర్టీసీ డిపో పరిధిలో కాలేశ్వరం పుణ్యక్షేత్రంతో పాటు వేలాల జాతరకు ప్రత్యేక ఆర్టిసి బస్సులు నడిపిస్తున్నట్లు డి ఎం శ్రావణ్ కుమార్ తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 25 వ తేదీ నుండి నుడి 27 వరకు వేలాల జాతరకు మరియు కాళేశ్వరం కు స్పెషల్ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్ తెలిపారు. మంథని నుండి వేలాల జాతరకు పెద్దలకు రూ.60 పిల్లలకు రూ.30 అదేవిధంగా కాళేశ్వరంకు పెద్దలకు రూ.140 పిల్లలకు రూ.70 గా ఛార్జి నిర్ణయిం నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు చూసుకోవాలని ఆయన కోరారు.

## కన్నాల వెంకన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు

మంథని ప్రభాతవార్త:

రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సోదరులు దుద్దిల్ల శీను బాబు జన్మదిన సందర్భంగా కన్నాల ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ రమ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో శ్రీనుబాబు కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ , పర్శవేన మోహన్ యాదవ్, బండారి ప్రసాద్, పాపిరెడ్డి, తోకల మల్లేష్, జగ్గారెడ్డి, మిరియాల విజయ రామ్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎండ తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాతవార్త:**



రానున్న రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.ఎండల తీవ్రత, జాగ్రత్త చర్యలపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వేసవిలో నీటిని కొద్దికొద్దిగా ఎక్కువ సార్లు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎక్కువసార్లు నీళ్లు తాగేలా చూడాలన్నారు.ప్రతి ఆరోగ్య కేంద్రంలో, అంగన్వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని, కేంద్రాలకు వచ్చే వారికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలన్నారు. వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారికి నిమ్మరసం అందించాల్సిందిగా నిర్వాహకులకు తెలియజేయాలన్నారు. నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్ నిలిపివేయాల్సి వస్తే ఉదయం, సాయంత్రం వేళలో మాత్రమే నిలిపి వేయాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. వేసవిలో మొక్కలకు మల్చింగ్ చేసి సంరక్షించాలని సూచించారు.ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజలు ఏమి చేయాలో ఏమి చేయకూడదో సూచించే పోస్టర్లను జన సందోహం ఉండే ప్రాంతాల్లో అతికించాలన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆర్టీసీ బస్సులో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కిట్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత కారణంగా మెడికల్ ఎమర్జెన్సీ ఏర్పడితే 108కి కాల్ చేయాలన్నారు.ప్రజలు ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, మసాలా పదార్థాలు తగ్గించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎండ తీవ్రత జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సబిత,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తమ్ముడు ప్రణవ్.. మరింత కష్టపడు.. రానున్న ఫలితం నీదే..

## సిఎం రేవంత్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు మరో రెండు రోజులలో జరుగనుండడంతో, సోమవారం హుజురాబాద్ నియోజకవర్గం ఐదు మండలాల నుండి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పట్టభద్రులు తరలివెళ్లారు. సభ ప్రాంగణంలో అధిక సంఖ్యలో హుజురాబాద్ పట్టభద్రులు కనబడడం, హుజురాబాద్ నియోజకవర్గ ఇంటలిజెన్స్ నివేదిక ప్రణవ్‌కు అందడంతో, సభ మధ్యలో సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి వేదికపైన ఉన్న ప్రణవ్‌ను ఆత్మీయంగా పలకరించి, తమ్ముడు ప్రణవ్.. మరింత కష్టపడు రానున్న రోజుల్లో ఫలితం నీదే.. ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల్లో మెజార్టీని ఇవ్వు అంటూ ప్రణవ్‌ను హక్కున చేర్చుకోవడంతో, వేదికపైన ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు, మంత్రులు ఆసక్తిగా రేవంత్ రెడ్డిని, ప్రణవ్‌ను తిలకించారు. నరేందర్‌రెడ్డికి భారీ మెజార్టీ తీసుకురావాలని, పట్టభద్రుల సంక్షేమానికి ఆయన కష్టపడి పనిచేస్తాడని, ఒక నిరుద్యోగుల స్థితిగతులు ఎంటో.. కుటుంబ పోషణ అంటే ఎలా ఉంటుందో.. కష్టసుఖాలు తెలిసి వచ్చిన వ్యక్తి నరేందర్ రెడ్డి అని, ఆయనను గెలిపించుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, విజయవీర రసాలను నూరిపోసి, హుజురాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వడంతో, ప్రణవ్‌లో మరింత మనోధైర్యం పెరిగింది. నరేందర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిస్తే.. పట్టభద్రుల సంక్షేమంతో పాటు వారి సమస్యల పరిష్కరానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, సిఎం రేవంత్ భరోసా ఇచ్చారు. పట్టభద్రులకు అటు విద్యలో, క్రీడలలో, కాంపిటేటివ్ పరీక్షలలో నైపుణ్యాలను పెంచడానికి స్కిల్ డెవలప్‌మెంట్, స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పోటీ చేయకపోవడానికి వెనుక ఉన్న మతలబును



ప్రజానీకానికి తెలియచేయాలని, బిఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందాలను ప్రజలు గమనించేలా విస్తృత ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్‌లోని ఈ కార్యక్రమానికి హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంద కుంట, కమలాపూర్ మండలాలకు చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ జెడ్పిటిసిలు, కాంగ్రెస్ పార్టీ మండలాల, పట్టణాల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల విధులను నిర్వహించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



శాసనమండలి ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల పోలింగ్ జిల్లాలో పారదర్శకంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రిసైడిరగ్, సహాయ ప్రిసైడిరగ్ అధికారులకు పోలింగ్ నిర్వహణపై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 36 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. పోలింగ్ విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఫిబ్రవరి 26న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి పోలింగ్ సామాగ్రి తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర సరైన బ్యాలెట్ పత్రాలు, ఓటరు జాబితా, ఇతర ముఖ్యమైన పోలింగ్ సామాగ్రి చెక్ లిస్ట్ తయారు చేసుకొని అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిసరాలను చెక్ చేసుకోవాలని ,100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎటువంటి ప్రచారం జరగడానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద డమ్మీ బ్యాలెట్ అతికించాలని, పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ కెమెరా లేదా వెబ్ కాస్టింగ్ ద్వారా సర్వే లెన్స్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్రెలెన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ప్రాధాన్యతతో ఓట్లు వేసే విధంగా చూడాలని, 100 మీటర్ల పరిధిలో ఓటర్ సహాయ కేంద్రానికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ ను గుర్తించి, జాబితాలో అతని పేరు చెక్ చేసుకోవాలన్నారు. పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పాస్ బుక్ , పాన్ కార్డు ఆధార్ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, యూడి ఐడి, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు గుర్తింపు కోసం ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో, అదనపు కలెక్టర్ డి.వేణు, ఏఆర్ఓలు గంగయ్య, సురేష్, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# నిఘా నీడలో శివరాత్రి జాతర

**- 1500ల మంది పోలీసులతో భారీ బందోబస్తు**

**- 8 మంది డీఎస్పీలు, 26 మంది సిఐలు, 104 మంది ఎస్ఐలు**

**- 500లకు పైగా సిసి కెమరాలు**

**- డ్రోన్ కెమరాలతో ప్రత్యేక గస్తీ**

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు జరిగే మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో 1500ల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే వేములవాడ ప్రాంతానికి పోలీసు బలగాలు చేరుకొని వారి ఆధీనంలోకి తీసుకున్నారు. జాతరకు 8 మంది డీఎస్పీలు, 26 మంది సిఐలు, 104 మంది ఎస్ఐలు, ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్ 240, కానిస్టేబుల్స్ 514, మహిళా హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ 166, మహిళా హోంగార్డులు 58, హోంగార్డులు 300, డాగ్ స్క్వాడ్ టీమ్స్ 10, బాంబ్ డిస్పోజబుల్ టీమ్‌లు 4 జాతరలో విధులు నిర్వహిస్తారు. రాజరాజేశ్వర స్వామి ఆలయం వేములవాడ పోలీస్ స్టేషన్‌కు సంబంధించి దాదాపు 500లకు పైగా సిసి కెమరాలు వినియోగిస్తున్నారు. కంట్రోల్ రూం నుంచి సిసి కెమరాల నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. డ్రోన్ కెమరాలతో ప్రత్యేక గస్తీ నిర్వహించనున్నారు. చీమ చిటుక్కుమన్నా సంఘటన స్థలానికి వెంటనే పోలీసులు చేరుకునే విధంగా పోలీసు విభాగం పని చేయనుంది. నేరం జరగడానికి వీలు లేకుండా అన్ని చర్యలను చేపట్టనున్నారు.

### సమన్వయంతో విధులు నిర్వర్తించాలి...

మహాశివరాత్రి జాతర పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుపై పోలీస్ సిబ్బందికి విధుల నిర్వహణపై సోమవారం జిల్లా ఎస్పీ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సమన్వయంతో వివిధ శాఖల అధికారులతో కలిసి పని చేయాలన్నారు. నిరంతర పరిస్థితిని సమీక్షించేందుకు దేవస్థానం ప్రధాన గోపురం ఎదుట ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. చిన్న చిన్న దొంగతనాలు, చైన్ స్నాచింగ్ అనుమానిత వ్యక్తుల పట్ల ఎప్పటికప్పుడు నిఘా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మూడు షిఫ్టుల్లో 24గంటలు పోలీసులు విధుల్లో ఉంటారని తెలిపారు. ఒక్క సిసి కెమరా 100 మంది పోలీసులతో సమానంగా భావించి జాతరలో ఎక్కువగా సిసి కెమరాలను ఉపయోగిస్తున్నామని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో భక్తులు స్వామివారిని దర్శించుకునే విధంగా పోలీసు బందోబస్తు ఏర్పాటయిందని అన్నారు. పట్టణ సిఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో జాతరకు వచ్చిన పోలీసు అధికారులకు, పోలీస్ సిబ్బందికి వసతి గదులు, బోధన సదుపాయాలను ఏర్పాటు చేశారు.

# జవహర్ నవోదయ విద్యాలయాన్ని నేరెళ్లలోనే ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



నవోదయ విద్యాలయాన్ని తరలించకుండ నేరెల్ల లోనే ఉంచే విధంగా కేంద్ర ప్రభుత్వనికి లేఖ రాయాల్సిందిగా సిఎం రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్.ధర్మపురి ఎమ్మెల్యే వడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు ..మెదక్,నిజామాబాద్, ఆదిలా బాద్,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోజున కరీంనగర్ లో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బారి బహిరంగ సభలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రేవంత్ రెడ్డి ని కలిసి ధర్మపురి నియోజకవర్గంలోని నేరేల్ల వద్ద కేటాయించిన జవహర్ నవోదయ విద్యాలయాన్ని తరలించకుండా నెరెళ్ళ లోనే ఉంచే విధంగా మరోసారి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వం తరఫున లేఖ రాయాల్సిందిగా కోరడం జరిగింది.దీని పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు

# రైతులు ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలి

## -- జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

రైతులు ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం. భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం గ్రామ నవ నిర్మాణ సమతి ఆధ్వర్యంలో జమ్మికుంటలోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమం సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులకి కృషి విజ్ఞాన కేంద్రంలో నైపుణ్యత శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి ఎం. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో తయారు చేసే కషాయాల గూర్చి రైతులకి శిక్షణ తరగతులు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని, ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులకు సర్టిఫికెట్లు కూడా ఇవ్వాలని ఎస్‌హెచ్‌జి అంగన్‌వాడి సెంటర్లు, ఐకెపి ద్వారా రైతులకి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం జనరల్ సెక్రెటరీ పరిపాటి విజయగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... రసాయన ఎరువులు ఎక్కువ వాడటం వలన భూసారం తగ్గుతుందని, రసాయనాలు కొట్టినటువంటి ఆహారాన్ని మనం తీసుకోవడం వలన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని మహిళా రైతులు అందరూ ముందుకు వచ్చి మన దేశానికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో పండించినటువంటి పంటలు వల్ల మనమందరం ఆరోగ్యకరంగా ముందు తరాలకి చరిత్రగా ఉంటామని తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలకు మంచి దిగుబడి గిట్టుబాటు ధర కూడా ఉంటుందని తెలియజేశారు. అదే విధంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త హెడ్ డా.ఎన్. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, తమ ఇంటి మందం తినడానికి ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా పండించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నవ నిర్మాణ సమితి జనరల్ సెక్రెటరి పరిపాటి విజయ్ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. వెంకటేశ్వర రావు, జమ్మికుంట వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, కెవికె శాస్త్రవేత్తలు విజయ్, మహేష్, డి. శ్రీనివాస్ రెడ్డి, జి. వేణు గోపాల్, ప్రశాంతి, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కుమార్ యాదవ్, ప్రాజెక్టు కన్సల్టెంట్ బి. రమాకాంత్, క్లస్టర్ కో ఆర్డినేటర్స్ కర్రె మురళీధర్, గుర్రం అశోక్, ఫీల్డ్ స్టాఫ్, 150 మంది రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డు అందుకున్న అంతర్జాతీయ క్రీడాకారుడు ప్రభాకర్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

హైదరాబాద్ జింఖానా గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ గేమ్స్ పోటీలలో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) కు గత సంవత్సరం జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రభుకు 2025 సంవత్సరంలో ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డును సుప్రీం కోర్టు న్యాయవాది చేతుల మీదుగా అందుకున్నారు. ప్రభును ఈ అవార్డుకు ఎంపిక చేసి, ప్రోత్సహించిన తెలంగాణ మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. రామారావుకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుకు ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డు రావడం పట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించండి

## -- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 27న జరిగే శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను ఓడించాలని, కాంగ్రెస్ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డిని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జమ్మికుంట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ శాసన మండలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో లౌకిక పార్టీగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిజెపిని ఓడించే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని తమ పార్టీ నిర్ణయించిందన్నారు. నరేందర్ రెడ్డి గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. సిపిఎం పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాలు, పట్టభద్రులు, మేధావులు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు, మండల కార్యదర్శి శీలం అశోక్, జిల్లా కమిటి సభ్యులు కొప్పుల శంకర్, మండల కమిటి సభ్యులు జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బిసిఐ ఆధ్వర్యంలో ఇన్‌పుట్ డీలర్లకి అవగాహన కార్యక్రమం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

పర్యావరణానికి హాని చేసే పురుగు మందులు నిషేధించాలని బిసిఐ ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ మహేందర్ అన్నారు. ప్రపంచం వన్య ప్రాణి సంస్థ ( డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా) కృషి విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో ఏర్పాటు చేయబడిన నవక్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో పని చేయుచున్న బెటర్ కాటన్ ఇనిసేటివ్ (బీసీఐ) ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఇన్‌పుట్ డీలర్లకు, ఫర్టిలైజర్ షాప్ యజమానులకు అత్యధిక విషపూరిత హానికర రసాయన పురుగు మందులు (హెచ్‌హెచ్‌పి) కాక్టైల్ వినియోగం వలన జరిగే దుష్పవాల గురించి జమ్మికుంట ప్రాజెక్ట్ ఆఫీస్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ కి చెందిన 50 పైగా పురుగు మందు షాపు యజమానులు పాల్గొని అత్యంత హానికర పురుగు మందులు, కాక్టైల్ రైతులకు సూచించమని (బిసిఐ) వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసిఐ ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ మహేందర్, (కెవికె) సీనియర్ శాస్త్రవేత్త వెంకటేశ్వర్ రావు, మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, బిసిఐ అసిస్టెంట్ మేనేజర్ మల్లేష్, బిసిఐ సిబ్బంది రఘు, మోహన్, అనిల్, రాజేందర్, రమేష్, రాకేష్, వెంకటేష్, సతీష్, సౌజన్య, సుమాంజలి, లత, మౌనిక పాల్గొన్నారు.



# జన జాగృతి మహిళా మండల సమైక్య బీర్పూర్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం..

.ప్రభాతవార్త బీర్పూర్.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని మహిళా సంఘం సభ్యులకు సోమవారం రోజున జన జాగృతి మహిళా మండల సమైక్య బీర్పూర్ కార్యాలయంలో ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు కార్యక్రమాలలో శిక్షణలో భాగంగా వివో, ఓ బి ఎస్, వివో ఏ ఎస్ మరియు వివో హెల్త్ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సామాజిక ప్రవర్తనలో మార్పు కొరకు శిక్షణ కరదీపికలోని మానవ అభివృద్ధి విభాగం లోని ఐదు అంశాలు సామాజిక ప్రవర్తనలో మార్పు కొరకు శిక్షణ కరదీపిక లోని మరో ఐదు అంశాలపై పూర్తిస్థాయిలో శిక్షణ నిర్వహించడం జరిగిందని సి సి రమేష్, పుష్పలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో లచ్చాలు, ఎమ్మార్వో ముంతాజ్ బుద్ధిన్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీని వాస్, డిపిఎం మల్లేశం, హెల్త్ డాక్టర్, ఐసిడిఎస్ సూపర్వైజర్, సిసిఎస్, ఎమ్మెస్ ఎ, అంగన్వాడీ టీచర్స్, మరియు గ్రామ సంఘ అధ్యక్షు రాలు మరియు వివో ఎస్, గ్రామ సంఘ హెల్త్ కమిటీ సభ్యులు, హాజరైనట్టు తెలిపారు.



# ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం మాన్వాడ గ్రామంలో చొప్పదండి నియోజకవర్గం డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ – ఆదిలాబాద్ – నిజామాబాద్ – మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సోమవారం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు లాగల దేవయ్య, బత్తిని శేఖర్, బత్తిని తిరుపతి, మండల మహిళా అధ్యక్షురాలు ఐరెడ్డి రాజలక్ష్మి, బత్తిని సంపత్, పోత్తూరు వెంకటి, ఎలగందుల వేణు, బూర్ల సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త.

జగిత్యాల మండలం రూరల్ గ్రామం నర్సింగాపూర్ బైపాస్ రోడ్డు వద్ద వంజర్ పల్లె గ్రామ కాంగ్రెస్ నాయకులు గంగాధర్ సోమవారం రోజున రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ పట్టణంలోని ఒక ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించగా వారి పార్థివ దేహానికి ఆసుపత్రిలో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



# జన జాగృతి మహిళా మండల సమైక్య బీర్పూర్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం...

ప్రభాతవార్త బీర్పూర్.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని మహిళా సంఘం సభ్యులకు సోమవారం రోజున జన జాగృతి మహిళా మండల సమైక్య బీర్పూర్ కార్యాలయంలో ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు కార్యక్రమాలలో శిక్షణలో భాగంగా వివో, ఓ బి ఎస్, వివో ఏ ఎస్ మరియు వివో హెల్త్ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సామాజిక ప్రవర్తనలో మార్పు కొరకు శిక్షణ కరదీపికలోని మానవ అభివృద్ధి విభాగం లోని ఐదు అంశాలు సామాజిక ప్రవర్తనలో మార్పు కొరకు శిక్షణ కరదీపిక లోని మరో ఐదు అంశాలపై పూర్తిస్థాయిలో శిక్షణ నిర్వహించడం జరిగిందని సి సి రమేష్, పుష్పలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లచ్చాలు, ఎమ్మార్వో ముంతాజ్ బుద్ధిన్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, డిపిఎం మల్లేశం, హెల్త్ డాక్టర్, ఐసిడిఎస్ సూపర్వైజర్, సిసిఎస్, ఎమ్మెస్ ఎ, అంగన్వాడీ టీచర్స్, మరియు గ్రామ సంఘ అధ్యక్షురాలు మరియు వివో ఎస్, గ్రామ సంఘ హెల్త్ కమిటీ సభ్యులు, హాజరైనట్టు తెలిపారు.

## సుల్తానాబాద్ సొసైటీ సందర్శించిన కేరళ సహకార బ్యాంకు

సొసైటీ పనితీరును అభినందించిన కేరళ బ్యాంక్ సభ్యులు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



సుల్తానాబాద్ ప్రాథమిక సహకార సంఘాన్ని సోమవారం భరత దేశం లోనే సహకార రంగంలో అగ్రగామిగా ఉన్నటువంటి కేరళ రాష్ట్ర సహకార బ్యాంకు ఉపాధ్యక్షులు కన్నన్ , కేరళ రాష్ట్ర సహకార బ్యాంక్ పాలకవర్గ సభ్యులు గగ్రీన్, లాలు, పిల్లయి, ప్రసాద్ కేరళ సహకార బ్యాంక్ డి జీఎం నారాయణన్ , కేరళ కో ఆపరేటివ్ ట్రేనింగ్ త్రివేంద్రమ్ సునీత తదితరులు బ్యాంకును సందర్శించారు. ఆర్థిక పరిస్థితులు వ్యాపార సముదాయాలను పరిశీలించి రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి చెందాలని సంఘాల ద్వారా ప్రతి వ్యాపారం నిర్వహించాలన్నారు. సహకార సంఘాలతో రైతులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందాలని, రానున్న రోజులల్లో వ్యవసాయ యంత్రాలు కిరాయికి ఇవ్వాలని సూచించారు. కేరళ సహకార సంఘాలు డిపాజిట్ లు సేకరించి స్వంతం గా రైతులకి లోన్స్ ఇతర సేవలు అందిస్తున్నాయని కేరళ స్టేట్ కో ఆపరేటివ్ ఆర్థిక పరివృష్టి లో వున్నాయన్నారు. ఇక్కడ కుడా సంఘాలు డిపాజిట్స్ సేకరించి రైతులకి స్వంతంగా సేవలు అందిచవచ్చన్నారు. సంఘాలు ఆర్థిక అభివృద్ధి ని సాధిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో సంఘము అధ్యక్షులు శ్రీగిరి శ్రీనివాస్ , సహకార రిజిస్టర్ వెంకటేశ్వర్లు , కెడిసిసి బ్యాంక్ మేనేజర్ శేషిధర్ రావు , సత్యనారాయణ రావు, గూడా మహేష్ శేర్మ, సంఘ సిబ్బంది శ్యామ్ సుందర్, రాజు , నాగరాజు , ప్రవీణ్ , సంధ్య , జయంతి, సరిత ,రమ దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎవరైనా వేధింపులకు పాల్పడితే దృష్టికి తీసుకు రావాలి

సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:

మహిళా ఉద్యోగుల పట్ల వారు పని చేసే కార్యాలయాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే దృష్టికి తీసుకురావాలని సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ సూచించారు. సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం, మహిళా ఉద్యోగులకు సూటబుల్ జాబ్ ఇవ్వటంపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు ఆర్జీ 1లోని అన్ని గనులు, డిపార్ట్మెంట్‌లలో పనిచేసే మహిళా ఉద్యోగులు, మహిళా ఉన్నతాధికారులతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ హాజరై మాట్లాడారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం, సంస్కరణ) చట్టం 2013 అనేది భారతదేశంలో మహిళలకు కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించటానికి ఏర్పడ్డ చట్టం అని తెలిపారు. ఈ చట్టం 2013 డిసెంబరు 9న అమలులోకి వచ్చిందని, లైంగిక వేధింపుల నివారణకు సుప్రీం కోర్ట్? ఆఫ్ ఇండియా జారీ చేసిన మార్గదర్శకాలను ఈ శాసనం పాటిస్తుందని, చట్టాల ద్వారా కార్యాలయంలో మహిళలు లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించి, లైంగిక వేధింపులను నివారించడం, ఫిర్యాదులకు న్యాయం చేసి వారి బాధ పోగొట్టడం ఇందులో భాగమని అన్నారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్? 14, 15 ప్రకారం లైంగిక వేధింపు అనేది స్త్రీ ప్రాథమిక సమానతలను ఉల్లంఘిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం గోపాల్ సింగ్, డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు, అధికారుల సంఘం ప్రెసిడెంట్ మల్లేశం, ఎజీఎం ఐఇడి ఆంజనేయులు, ఎఐటియుసి ప్రతినిధి పద్మ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, కమిటీ సభ్యులు లా ఆఫీసర్ అఫ్రీన్ సుల్తానా, సింగరేణి స్కూల్ తెలుగు పండిట్ శశికళ, అన్ని గనులు, డిపార్ట్మెంట్ మహిళా ఉద్యోగులు, సంక్షేమాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నరేందర్ రెడ్డిని బారి మెజార్టీతో గెలిపించాలి

డాక్టర్ రాజన్న

ఓదెల ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజల కొరకు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే దిశలో ముందు పోతున్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పోత్కపల్లి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజన్న పట్టభద్రులను కోరారు

## సర్వేయర్లు పనితీరును మరింత మెరుగు పరుచుకోవాలి

-పటిష్టంగా రికార్డుల నిర్వహణ చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ ర్ష 8 మంది సర్వేయర్లకు ల్యాప్ టాప్‌ల పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. సర్వేయర్లు పని తీరు మరింత మెరుగు పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాలోని సర్వేయర్లకు నూతనంగా 8 ల్యాప్ టాప్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వారి నాణ్యమైన పనితీరుకు దోహదపడే విధంగా నూతనంగా అందించిన 8 ల్యాప్ టాప్‌లను వినియోగించుకోవాలని, భూముల సర్వే సరిహద్దు రికార్డుల నిర్వహణ పటిష్టంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, సర్వేయర్లు అనిల్, సునీల్, నరేష్, శ్రీనివాస్, కృష్ణప్రియ, రాధిక, రాజశేఖర్, చారి, రఘుపతి, సాయి చరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ను పారదర్శకంగా నిర్వహించాలి

ట్రైనింగ్ నోడల్ అధికారి సీపీఓ శ్రీనివాసా చారి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

శాసనమండలి ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించాలని ట్రైనింగ్ నోడల్ అధికారి, సీపీఓ శ్రీనివాసా చారి అన్నారు. ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయ్నాలో సోమవారం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్ లకు పోలింగ్ నిర్వహణ పై శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారి, సీపీఓ శ్రీనివాసా చారి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 28 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామనీ తెలిపారు. నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు. పోలింగ్ విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఈ నెల 26వ తేదీన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ డ్యూటీ అలాట్మెంట్ ఆర్డర్ తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రం సిబ్బందితో కలిసి సామాగ్రి తీసుకోవాలని అన్నారు. అవసరమైన మేర సరైన బ్యాలెట్ పత్రాలు, ఓటరు జాబితా, ఇతర ముఖ్యమైన పోలింగ్ సామాగ్రి చెక్ లిస్ట్ తయారు చేసుకొని అన్ని అందుబాటులో ఉన్నాయో లేదో ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రం పరిసరాలను చెక్ చేసుకోవాలని అన్నారు. 100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎటువంటి ప్రచారం జరగడానికి వీలు లేదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద డమ్మీ బ్యాలెట్ అతికించాలని, కేంద్రాల్లో సీసీటీవీ కెమెరా లేదా వెబ్ కాస్టింగ్ ద్వారా సర్వే లెన్స్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. దివ్యాంగులు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ప్రాధాన్యతతో ఓట్లు వేసే విధంగా చూడాలన్నారు. 100 మీటర్ల పరిధిలో ఓటర్ సహాయ కేంద్రానికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ ను గుర్తించి, జాబితాలో అతని పేరు చెక్ చేసుకోవాలని సూచించారు. ఎడమచేతి చూపుడు వేలుకి ఇంక్ పెట్టాలని అన్నారు. పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పాస్ బుక్ , పాన్ కార్డు ఆధార్ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, యూడి ఐడి, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు గుర్తింపు ప్రకటించాలని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మాస్టర్ ట్రైనర్లు మహేందర్ రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపాక పెద్ద చెరువులోకి నీటి విడుదల

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని రేపాక గ్రామ శివారులో ఉన్న పెద్ద చెరువులోకి సోమవారం సాగు నీటిని విడుదల చేయడముతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు .గత రెండు రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మాజీ ఎంపీటీసీ కాత సుమలత మల్లేశం సాగు నీటి సమస్యను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను అదేశించడముతో డి5 కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. నీటి విడుదల వల్ల పంటలను ఎండి పోకుండా కాపాడుకుంటామని రైతులు పేర్కొన్నారు .

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

నియోజకవర్గ ఇంచార్జ్ రఘువర్ధన్ రెడ్డి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ఇంచార్జ్ రఘువర్ధన్ రెడ్డి సోమవారం కోరారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు అమలు అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అన్నారు .నరేందర్ రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి కృషి చేస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాఘవరెడ్డి, నాయకులు పసుల వెంకటి, అనంతగిరి వినయ్ కుమార్, ఐ రెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, నరేందర్ రెడ్డి, రమేష్, రజనీకాంత్, బాల్ రెడ్డి, మచ్చ రాజేశం, రవి, బాబు, బెజ్జంకి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘ మండలాధ్యక్షునిగా రమేష్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షునిగా ఎలవేణి రమేష్ సోమవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సంఘ సభ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు .నాపై నమ్మకంతో నాకు పదవి కట్టబెట్టిన ముదిరాజ్ కుటుంబ సభ్యులకు ఎల్ల వేళలా రుణపడి ఉంటానని రమేష్ పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రం, ముదిరాజ్ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు గొడుగు నర్సయ్య, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు కూనవేని బాలరాజు, ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు కంకటి ప్రభాకర్, పల్లె రాజశేఖర్, ఎంగ్ర చందన్, రేగుల కార్తీక్ ,కుక్కల రామచంద్రము, జంగిటి రమేష్ పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెలీ ఎన్నికలల్లో కాంగ్రెస్ అభ్యర్థి వుట్కూరి నరెందర్ రెడ్డి కి సీపీఎం మద్దతు

-సిపిఎం రాష్ట కమిటీ సభ్యులు లెల్లల బాలకృష్ణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పట్టభద్రుల లీలిది ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఎం సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు దిశిలీ రాష్ట కమిటీ సభ్యులు లెల్లల బాలకృష్ణ తెలిపారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు జి.తిరుపతి నాయక్ అద్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లల బాలకృష్ణ మాట్లాడుతూ మతోన్మాద బీజేపీని ఓడించాలని, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో నలుగురు బీజేపీ ఎంపీలు ఉండి కేంద్ర బడ్జెట్లో నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని ఆరోపించారు. నిజామాబాద్ పసుపు బోర్డు ప్రకటించినప్పటికీ కేంద్రబడ్జెట్లో ఒక్కరూపాయి నిధులు కూడా కేటాయించలేద ని ఆరోపించారు. కాజీపేట రైల్వే కోచ్, గిరిజ నయూనివర్సిటీ విభజన హామీల్లో ఉన్నప్పటికీ ఏ ఒక్క అభివృద్ధి పని సాధించకుండా, బీజేపీ కేవలం కులాల, మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో దిశిలీ జగిత్యాల జిల్లా కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, సినియర్ నాయకులు భుతం సారంగపాణి, జిల్లా కమిటీ సభ్యులు ఇందూరి సులోచన, కోమటి చంద్రశేఖర్, నాయిని శారదా, మహిపాల్ నాయక్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.